


ప్రజా చైతన్యమే...
# లక్ష్యం
తెలుగు దినపత్రిక
email : lakshyam2013@gmail.com
ఎడిటర్ ఇన్ చీఫ్ - మధుసూదనరావు చల్లా

R.N.I. No. APTEL/2013/48712




ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010

Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.

సంపుటి : 12 సంచిక : 170 సోమవారం 28-07-2025 పేజీలు : 8 వెల :3/-

LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily, Should be filled in Guntur Courts Only

## రాష్ట్రంలో గృహ నిర్మాణంపై సింగపూర్ సుర్బానా జురాంగ్ సంస్థ ఆసక్తి



- ఫాబ్రికేషన్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు ఎవర్సెండై సంస్థ ప్రతిపాదన
- తొలిరోజు పర్యటనలో ఏపీ సీఎం బృందం వరుస సమావేశాలు
- పెట్టుబడి అవకాశాల్ని వినియోగించుకోవాలన్న చంద్రబాబు

2

## కొత్త పాలసీలతో పెట్టుబడులకు ఏపీ అత్యంత అనుకూలం




2లో

- డిఫెన్స్, ఎలక్ట్రానిక్స్, ఏరోస్పేస్, గ్రీన్ ఎనర్జీలో విస్తృత అవకాశాలు
- సింగపూర్‌లో భారత హై కమిషనర్‌తో భేటీలో ఏపీ సీఎం
- సింగపూర్‌లో సీబీఎన్ బ్రాండ్‌కు ప్రత్యేక గుర్తింపు ఉందన్న హైకమిషనర్ శిల్పక్ అంబులే
- ఏపీలో పెట్టుబడులకు సింగపూర్ కంపెనీల ఆసక్తిగా ఉన్నట్టు వెల్లడి

# కర్మభూమిలో ఎదగండి.. జన్మభూమి కోసం నిలవండి



సింగపూర్,జులై 27 : విదేశాల్లో స్థిరపడి...సంపద సృష్టిస్తున్న తెలుగువాళ్లు జన్మభూమిని మరిచిపోకూడదని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. ఐదు రోజుల సింగపూర్ పర్యటనలో భాగంగా తొలి రోజున ఆదివారం స్థానికంగా ఉన్న వన్ వరల్డ్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రాంగణంలో తెలుగు డయాస్పొరా ఫ్రం సౌత్ ఈస్ట్ ఏషియా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సింగపూర్ సహా మలేషియా, థాయ్ ల్యాండ్, ఫిలిప్పీన్స్, ఇండోనేషియా దేశాల్లో స్థిరపడ్డ తెలుగు ప్రజలు హాజరయ్యారు. సీఎం సభా ప్రాంగణానికి రాగానే సభకు హాజరైన వారంతా లేచి నిలబడి హర్షధ్వానాలు చేశారు. మా తెలుగు తల్లి గీతాలాపనతో ప్రారంభమైన ఈ కార్యక్రమం ఆద్యంతం తెలుగుదనం ఉట్టిపడింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న చంద్రబాబు ఏపీలో జరుగుతున్న అభివృద్ధిని.. తన సింగపూర్ పర్యటన ఉద్దేశ్యాలను వివరించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. "ప్రపంచంలో మారుతున్న పరిణామాలను తెలుగు ప్రజలు అందిపుచ్చుకున్నారు. నాడు ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు తెలుగుదేశం ప్రభుత్వం తెచ్చిన సంస్కరణలు తెలుగు ప్రజల జీవితాలను మార్చాయి.

ప్రపంచవ్యాప్తంగా 120 పైగా దేశాల్లో తెలుగు ప్రజలు స్థిరపడ్డారు. ఏ దేశానికైనా వెళ్లి.. గట్టిగా తెలుగులో మాట్లాడితే అక్కడున్న తెలుగు వారు ఓ పది నిమిషాల్లోనే పోగయ్యే పరిస్థితి వచ్చేసింది. ప్రపంచంలోని చాలా దేశాలకు తెలుగు వాళ్లు వెళ్లడమే కాదు.. ఆయా దేశాల్లోని స్థానికులకంటే ఎక్కువగా సంపాదిస్తున్నారు. అమెరికాలో ఉండే స్థానికులకంటే.. తెలుగు వారి తలసరి ఆదాయం చాలా ఎక్కువగా ఉంది. నాదెళ్ల సత్య లాంటి వాళ్లు మైక్రో సాఫ్ట్ లాంటి ప్రముఖ కంపెనీలకు సీఈఓలుగా ఉన్నారు.ప్రపంచంలోని చాలా కంపెనీలకు సేవలు అందిస్తూ.. మన తెలుగు వాళ్లు వివిధ దేశాల్లో స్థిరపడ్డారు. సింగపూర్ లో 40 వేల మంది తెలుగు వాళ్లు నివాసం ఉంటున్నారు. తెలుగు వాళ్లు ఏయే దేశాల్లో స్థిర పడ్డారో ఆ దేశం వారికి కర్మభూమి. అవకాశాలు కల్పించిన ఆ దేశాభివృద్ధి కోసం పని చేయాలి. అదే సమయంలో పుట్టిన గడ్డను తెలుగు వాళ్లు మరువ కూడదు. భారతదేశం.. ఆంధ్రప్రదేశ్ వారి జన్మభూమి. ఆ జన్మభూమి అభివృద్ధి కోసం తెలుగు వాళ్లు పని చేయాలి. పెట్టుబడులు పెట్టాలి. అక్కడి పేదలకు చేయూత అందించాలి. భారత దేశంలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజలు కట్టిన పన్నులతో మీరు ఈ స్థాయికి ఎదిగారు.. ఎన్నో అవకాశాలు పొందారు. కాబట్టి జన్మభూమి అభివృద్ధికి కృషి చేయడం.. పెట్టుబడులు

మిగతా 2లో

- సింగపూర్ అంటే అభిమానం వల్లే అమరావతిలో భాగస్వామి చేయాలనుకున్నా
- తెలుగు జాతి ఎక్కడైనా వెలుగుజాతే.. 120 పైగా దేశాల్లో తెలుగుప్రభ
- గత ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దేందుకే సింగపూర్ వచ్చా
- సింగపూర్ నుంచి ఏపీకి నేరుగా విమాన సర్వీసుల కోసం ప్రయత్నం
- ప్రతి దేశ రాజధానిలోనూ వేంకటేశ్వరస్వామి దేవాలయం ఉండాలి
- తెలుగు డయాస్పొరా కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- ముఖ్యమంత్రికి హర్షధ్వానాలతో ఆత్మీయ స్వాగతం




## తెలుగు డయాస్పొరా ఆద్యంతం ఉత్సాహభరితం

- సింగపూర్‌లో 5 గంటల పాటు కొనసాగిన కార్యక్రమం
- ఐదారు దేశాల నుంచి తరలివచ్చిన తెలుగు ప్రజలు... కిక్కిరిసిన ఆడిటోరియం
- రెండున్నర గంటలు ఓపిగ్గా అందరితో ఫోటోలు దిగిన సీఎం చంద్రబాబు

సింగపూర్, జూలై 27 : సింగపూర్‌లో నిర్వహించిన తెలుగు డయాస్పొరా సౌత్ ఈస్ట్ ఏషియా కార్యక్రమం అత్యంత ఉత్సాహభరితంగా సాగింది. దాదాపు ఐదు గంటల పాటు జరిగిన ఈ కార్యక్రమానికి సింగపూర్‌తో సహా సమీప ఐదు దేశాల్లోని తెలుగువారు, ఎన్ఆర్ఐలు పెద్దఎత్తున తరలివచ్చారు. సభా నిర్వహణ కోసం నిర్వహకులు తీసుకున్న వన్ ఇంటర్నేషనల్ స్కూల్ ఆడిటోరియం తరలివచ్చిన తెలుగు వారితో నిండిపోయింది. ఊహకుమించి వచ్చిన తెలుగువారితో ఆడిటోరియం నిండిపోయింది. దీంతో అనుబంధంగా ఉన్న మరో ఆడిటోరియంలోకి సభికులను నిర్వాహకులు తరలించారు. తెలుగు ప్రజల ఆనందం, సంతోషాల నడుమ సుమారు ఐదు గంటల పాటు పండుగలా డయాస్పొరా కార్యక్రమం సాగింది. 4వ సారి ముఖ్యమంత్రిగా విజయం సాధించిన తర్వాత తొలిసారి సింగపూర్‌కు సీఎం చంద్రబాబు వస్తున్నా రన్న సమాచారంతో భార్యాపిల్లలు, స్నేహితులతో కలిసి ఎన్ఆర్ఐలు డయాస్పొరాకు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి ప్రసంగించిన ముఖ్యమంత్రి... కార్యక్రమం అనంతరం దాదాపు 2,500 మందితో ఫోటోలు దిగారు. రెండున్నర గంటలపాటు ఓపిగ్గా నిలబడి ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ చంద్రబాబు ఫోటోలు దిగారు. ఫోటో దిగలేదన్న నిరూత్సాహం ఎవ్వరిలో లేకుండా ఉండేలా వేదికపైనే ఉండి ప్రతి కుటుంబం ఫోటోలు దిగేలా మంత్రి నారా లోకేష్ సహకరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రితో వారి అభిప్రాయాలను, సమస్యలను తెలుగువారు పంచుకున్నారు. పిల్లలతో సహా తెలుగు సాంప్రదాయంతో డయాస్పొరా కార్యక్రమానికి హాజరైన మహిళలను ప్రత్యేకంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేకంగా అభినందించారు.

## భక్తులతో కలిసి అన్నప్రసాదం స్వీకరించిన భారత మాజీ ఉప రాష్ట్రపతి



తిరుమల, జూలై 27 (లక్ష్యం ప్రతినిధి) : భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు, టీటీడీ ఛైర్మన్ బీ.ఆర్ నాయుడు తో కలిసి ఆదివారం తిరుమలలోని మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద కేంద్రంలో భక్తులతో కలిసి అన్నప్రసాదం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన భక్తులతో ముచ్చటించారు. అన్నప్రసాదాలు రుచికరంగా, శుభ్రంగా ఉన్నాయని భక్తులు ఆయన వద్ద ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన భక్తులకు శ్రీవారి సేవకులు అందిస్తున్న సేవలను కూడా ప్రశంసించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, టీటీడీ అందిస్తున్న

మిగతా 2లో

## కాంగోలో చర్చి ప్రాంగణంలో దాడి.. 21 మంది మృతి



తూర్పు కాంగో : తూర్పు కాంగోలో దారుణం చోటు చేసుకుంది. ఇస్లామిక్ స్టేట్ ప్రేరేపిత తిరుగుబాటుదారులు కొమండలోని క్యాథలిక్ చర్చి ప్రాంగణంలో దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో 21 మంది ప్రాణాలు కోల్పోయారు. పలు ఇళ్లు, దుకాణాలను తిరుగుబాటు దారులు తగలబెట్టారు. తెల్లవారుఝామున 1 గంటల ప్రాంతంలో ఈ దుర్ఘటన జరిగింది. ఈ దాడికి పాల్పడింది అల్లైడ్ డెమెక్రాటిక్ ఫోర్స్‌కు చెందిన వారిగా గుర్తించారు. "తిరుగుబాటు దారులు జరిపిన కాల్పుల్లో చర్చి లోపల, బయట కలిపి 21 మంది మరణించారు. మూడు దహనమైన మృతదేహాలను గుర్తించాము. పలు ఇళ్లు కూడా దహనమయ్యాయి. మిగిత మృతదేహాల కోసం గాలింపు కొనసాగుతుంది" అని డియుడోన్నే దురాంతబో అనే కొమండ సివిల్ సొసైటీ కోఆర్డినేటర్ తెలిపారు. అయితే కాంగో ఆర్మీ మాత్రం మృతుల సంఖ్యను తక్కువగా వెల్లడించింది. చర్చి దగ్గర జరిగిన కాల్పుల్లో 10 మంది మృతి చెందారని లెఫ్టినెంట్ జూల్స్ న్గోంగో వెల్లడించారు.

ప్రజా చైతన్యమే...
లక్ష్యం
తెలుగు దినపత్రిక

సోమవారం 28 జూలై 2025

# కర్మభూమిలో ఎదగండి.. జన్మభూమి కోసం నిలవండి





పెట్టడం అనేది బాధ్యతగా తీసుకోవాలి. నేను ఏ దేశం వెళ్లినా... అక్కడి తెలుగు వారిని తప్పకుండా కలుస్తాను." అని సీఎం చెప్పారు.

**గత ప్రభుత్వ నిర్వాకం వల్ల సింగపూర్‌తో గ్యాప్ వచ్చింది**

"సింగపూర్ దేశం అంటే నాకు చాలా అభిమానం.. గౌరవం. నీతి, నిజాయితీలకు సింగపూర్ దేశం నిలువెత్తు నిదర్శనం. ఈ దేశంలో అవినీతి తక్కువ. సింగపూర్ రోడ్ల మీద ఒక్క కాగితం ముక్క కూడా కన్పించదు. చాలా కాలం క్రితమే చెత్తను కూడా ఎనర్జీగా కన్వెర్ట్ చేసే విధానాన్ని సింగపూర్ ఆచరణలో పెట్టింది. అదే తరహా విధానాన్ని హైదరాబాద్ నగరంలో అమలు చేశాను. చాలా మంది రాజకీయ నేతలు సింగపూర్ వచ్చి ఎంజాయ్ చేసి వెళ్లారు.. కానీ ఏపీ సీఎం మాత్రం ఇక్కడికి వచ్చి తాను చేసిన మంచి పనులను అమలు చేస్తున్నారని సింగపూర్ దేశ మాజీ ప్రధాని లీ క్వాన్ యూ చెప్పారు. ఇలాంటి సింగపూర్ ప్రభుత్వంతో ఏపీకి గ్యాప్ వచ్చింది. నేను అడిగిన వెంటనే ఉచితంగా అమరావతి కోసం మాస్టర్ ప్లాన్ తయారు చేయడానికి సింగపూర్ ప్రభుత్వం అంగీకరించింది. సింగపూర్ ప్రభుత్వం చాలా దేశాల్లో టౌన్ షిప్ లు కట్టింది. కాబట్టి సీడ్ క్యాపిటల్ నిర్మాణం సింగపూర్ ప్రభుత్వానికే అప్పగించాను. కానీ 2019లో ప్రభుత్వం మారి సింగపూర్ ను తప్పు పట్టే పరిస్థితి తీసుకువచ్చారు. వాటిని సరిదిద్ది.. రికార్డులు సరి చేయడానికే సింగపూర్ వచ్చాను. ఏపీ బ్రాండును సింగపూర్ లో తిరిగి నెలకొల్పడానికే వచ్చాను. మన రాష్ట్రంలో ఏ ఒక్కరు తప్పు చేసినా.. తెలుగు వాళ్లే చేశారంటారు. ఆ అభిప్రాయాన్ని సింగపూర్ ప్రభుత్వంలో.. సింగపూర్ కంపెనీల్లో తొలగించేందుకు ప్రయత్నిస్తున్నాను. సింగపూర్ కు కలిగిన అసౌకర్యానికి బాధపడుతున్నానని వారికి చెబుతున్నాను. సింగపూర్ ప్రభుత్వం మళ్లీ సీడ్ క్యాపిటల్ నిర్మాణానికి ముందుకు రాకపోవచ్చు. జరిగిన వాస్తవాలను మాత్రం వారికి తెలియచేస్తాను. 2019లో కూడా మన ప్రభుత్వమే కొనసాగి ఉంటే.. అమరావతి సింగపూర్ స్థాయికి చేరేది. కానీ 2019 ఎన్నికల్లో గ్యాప్ వచ్చింది. మళ్లీ ఇలాంటి పొరపాట్లు రాకుండా చూసుకోవాలి. ఈ బాధ్యత నా మీదే కాదు..మీ మీద కూడా ఉంది." అని చంద్రబాబు భావోద్వేగంగా స్పందించారు.

**పీ4కు సహకరించండి... పెట్టుబడులతో రండి**

"గతంతో పోల్చుకుంటే ఇప్పుడు సాంకేతికంగా చాలా అంశాలు అందుబాటులోకి వచ్చాయి. అమరావతిలో క్వాంటం వ్యాలీని అభివృద్ధి చేస్తున్నాం. గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ ప్రకటించాం. సుదీర్ఘ తీర ప్రాంతం ఉంది. పోర్టులు ఎక్కువగా నిర్మించుకోవచ్చు. పోర్టు ఆధారిత పరిశ్రమలు పెద్ద ఎత్తున నెలకొల్పవచ్చు. ఏపీలో 20 పోర్టులు వస్తాయి..15-20 ఎయిర్ పోర్టులకు అవకాశం ఉంది. అద్భుత అభివృద్ధికి ఆస్కారం ఉంది. భారత దేశానికే లాజిస్టిక్స్ హబ్ గా ఆంధ్రప్రదేశ్ ఉంటుంది. ఆరోగ్య రంగంలో గేట్స్ ఫౌండేషన్, టాటా సంస్థలతో కలిసి పని చేస్తున్నాం. చాలా మంది తెలుగు వాళు విదేశాల్లోని ప్రముఖ సంస్థల్లో కీలక స్థానాల్లో ఉన్నారు. ఇలాంటి వారు తమ అనుభవాన్ని ఏపీకి అందించవచ్చు. పెట్టుబడులు పెట్టేలా ..సర్వీస్ ప్రొవైడర్లుగా ఉండొచ్చు.. మీరు ఏం చేయాలనుకున్నా.. పూర్తిగా సహకరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంటుంది. ఒకప్పుడు తెలుగు వారు విదేశాల్లో ఉద్యోగులుగా మాత్రమే ఉండేవారు. కానీ ఇప్పుడు పారిశ్రామిక వేత్తలుగా ఎదిగారు. ఆయా దేశాల్లో తెలుగు వాళ్లు ఎలా ముందుకు వెళ్లాలో ఆలోచన చేస్తాం. ఎన్నార్టీ విభాగం ద్వారా సేవలు అందిస్తాం. ఐటీనే కాదు.. పారిశ్రామికవేత్తలను కూడా ప్రమోట్ చేస్తాను. వివిధ దేశాల్లోని పారిశ్రామికవేత్తలతో తెలుగు పారిశ్రామికవేత్తలను భాగస్వాములు చేసేందుకు ప్రయత్నిస్తాం. వారి మధ్య ఎంఓయూలు కుదుర్చుకునేలా చొరవ తీసుకుంటాం. పారిశ్రామిక వేత్తలను ఏపీ గౌరవిస్తుంది. సంపద సృష్టిస్తేనే.. ప్రభుత్వానికి ఆదాయం.. ఇది జరిగితేనే సంక్షేమం చేయగలం. పీ4 కార్యక్రమం ద్వారా పేదరికాన్ని తగ్గించేందుకు నో పావర్టీ మిషన్ ప్రారంభించాను. మీ మీ గ్రామాల్లోని పేదలను దత్తత తీసుకోండి. విదేశాల్లో స్థిరపడిన తెలుగు వాళ్లు.. పీ4లో భాగస్వాములుగా ఉంటే.. నాకు అంతకు మించిన ఆనందం వేరొకటి ఉండదు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో విదేశాల్లో ఉన్న తెలుగు వారు మా కోసం పని చేశారు. చేయని తప్పుకు 53 రోజులు జైల్లో ఉన్నాను. దేశ విదేశాల్లో నా కోసం పనులు వదిలిపెట్టి ఆందోళనలు చేశారు. నా గురించి విదేశాల్లో స్థిరపడ్డ తెలుగువాళ్లు పడిన ఆందోళన.. తపన.. నేను ఎన్నటికీ మరువలేను. ఎన్నికల్లో కూడా స్వచ్ఛందంగా వచ్చి పార్టీ కోసం పని చేశారు. వారి రుణాన్ని నేను తీర్చుకోలేను." అని చంద్రబాబు నాటి సంగతులను గుర్తు చేసుకున్నారు.



**ఏపీలో వెంకన్న ఉండడం మన అదృష్టం**

"బాలాజీ మన రాష్ట్రంలో ఉండడం అదృష్టం. ఎన్ని కష్టాలు న్నా.. వేంకటేశ్వరస్వామిని తలుచుకుని సంకల్పం తీసుకుంటే సమస్య పరిష్కారమై పని అయిపోతుంది. ఎన్నార్టీలకు తిరుమ ల వెంకన్న దర్శనం కోసం ప్రత్యేకంగా ఏర్పాట్లు చేస్తాం. ప్రతి దేశ రాజధానిలో వేంకటేశ్వరస్వామి దేవాలయం ఉండాలి. సింగపూర్ నుంచి ఏపీలోని విజయవాడ, విశాఖ, తిరుపతికి నేరుగా విమానాలు వచ్చేలా చేస్తాం. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడతాం. సింగపూర్ లో బెంగాలీ, హిందీ, తమిళ్ రెండో భాషగా ఉన్నాయి. తెలుగు కూడా రెండో భాషగా పెట్టాలని కోరుతున్నాను. ఇక్కడే ఉన్న భారతహై కమిషనర్ ఈ మేరకు చొరవ తీసుకోవాలని కోరుతున్నాను." అని చంద్రబాబు చెప్పారు.

**సరైన నాయకుడు ప్రధాని మోదీనే**

"ప్రస్తుతం భారత దేశానికి ప్రజలే ఆస్తి. గతంతో పోల్చుకుంటే ప్రపంచ వ్యాప్తంగా భారత దేశానికి గౌరవం పెరిగింది. ఈ సమయంలో దేశానికి సరైన నాయకుడుగా ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వం వహిస్తున్నారు. దేశంలో చాలా మంది ప్రధానులు..చాలా మంది సీనియర్ లీడర్లను చూశాను. రైట్ టైమ్, రైట్ ప్లేస్, రైట్ లీడర్ నరేంద్ర మోదీ. మోదీ మనకు పెద్ద వరం. అమెరికాకు చెందిన ఓ సంస్థ చేసిన సర్వేలో మోదీ ప్రపంచంలోనే పాపులర్ లీడరుగా నెంబర్-1 స్థానంలో నిలిచారు. ప్రధానికి 75 శాతం అప్రూవల్ రేటింగ్ ఉంది. దేశానికి గుర్తింపు, సుస్థిరత మోదీ వల్లే వచ్చింది. ఇలాంటి సమయంలో ఆకాశమే హద్దుగా దూసుకెళ్లాలి. నరేంద్ర మోదీ వికసిత్ భారత్ నినాదంతో వెళ్తున్నారు. నేను స్వర్ణాంధ్ర సంకల్పంతో ముందుకెళ్తున్నాను." అని అన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న సింగపూర్ భారత హైకమిషనర్ శిల్పక్ అంబులే మాట్లాడుతూ.. తెలుగు డయాస్పోరా కార్యక్రమం చూస్తోంటే.. చంద్రబాబు రాక కోసం సింగపూర్ లోని తెలుగు ప్రజలు చాలా కాలంగా వేచి చూస్తున్నట్టుందని అన్నారు. వివిధ రంగాల్లోని పెట్టుబడులకు ఏపీ స్వర్గధామంగా ఉంటుందని చెప్పారు. భారత దేశ, ఏపీ టూరిజం అభివృద్ధికి సింగపూరులో సెటిల్ అయిన తెలుగు వాళ్లు పనిచేయాలని సూచించారు. ఆద్యంతం సందడిగా సాగిన ఈ కార్యక్రమంలో మంత్రులు నారా లోకేష్, నారాయణ, టీజీ భరత్, ఎన్నార్టీ ఛైర్మన్ వేమూరి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

**సింగపూర్ చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు**
**ఘన స్వాగతం పలికిన తెలుగు ప్రజలు**
**సంప్రదాయ నృత్యాలతో సీఎంను స్వాగతించిన చిన్నారులు, మహిళలు**

: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సింగపూర్ చేరుకున్నారు. ఆదివారం నుండి ఐదు రోజుల పాటు సీఎం సింగపూర్ లో పర్యటించనున్నారు. సింగపూర్ కు చేరుకున్న సీఎంకు స్థానిక తెలుగు ప్రజలు, పారిశ్రామికవేత్తలు, ఎన్ఆర్ఐలు, ఏపీఎన్ఆర్టీ ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. విమానాశ్రయం నుంచి తాను బసచేసే హోటల్ కు చేరుకున్న ముఖ్యమంత్రి, మంత్రుల బృందానికి స్థానిక తెలుగు కుటుంబాలకు చెందిన వారు స్వాగతం పలికారు. సీఎంకు స్వాగతం పలికేందుకు సంప్రదాయ వస్త్రధారణలో తెలుగు కుటుంబాలకు చెందిన మహిళలు తరలి వచ్చారు.. హారతులు పట్టారు. చిన్నారులు కూచిపూడి నృత్యాలతో స్వాగతించారు. సీఎం పర్యటన నేపథ్యంలో ఆయన బస చేస్తున్న హోటల్ ప్రాంగణంలో తెలుగు కుటుంబాల సందడి నెలకొంది. సింగపూర్ పర్యటనలో భాగంగా మొత్తం 29 కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఇవాళ మధ్యాహ్నం తెలుగు డయాస్పోరా సమావేశానికి ముఖ్యమంత్రి, మంత్రులు నారా లోకేష్, పి.నారాయణ, టీజీ భరత్ లు హాజరయ్యారు.

# రాష్ట్రంలో గృహ నిర్మాణంపై సింగపూర్ సుర్బానా జురాంగ్ సంస్థ ఆసక్తి

**సింగపూర్, జూలై 27 :** ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తిగా ఉన్నట్టు గ్లోబల్ అర్బన్ ఇన్ఫ్రా కంపెనీ సుర్బానా జురాంగ్ స్పష్టం చేసింది. సింగపూర్ లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుతో ఆ సంస్థ ప్రతినిధి చెర్‌ఎక్లో భేటీ అయ్యారు. రాష్ట్రంలో గృహ నిర్మాణాలను పెద్ద ఎత్తున చేపట్టేందుకు ముందుకు రావాలని సీఎం సుర్బానా సంస్థను ఆహ్వానించారు.

ఏపీలో హౌసింగ్ ఫర్ ఆల్ ప్రాజెక్టులో భాగం కావాలని సీఎం సూచించారు. ఆంధ్రప్రదేశ్‌లో మౌలిక వసతుల ప్రాజెక్టులపై ప్రధానంగా దృష్టిసారించామని ముఖ్యమంత్రి ఆ సంస్థ ప్రతినిధులకు వివరించారు. రాష్ట్రంలో మొత్తం 20 పోర్టులు, 15 ఎయిర్ పోర్టులు అందుబాటులోకి వస్తున్నాయని.. లాజిస్టిక్ హబ్ గా ఏపీ తయారవుతుందని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ ప్రాంతాలను ఇండస్ట్రియల్ టౌన్ షిప్‌లుగా అభివృద్ధి చేయాలనే ప్రభుత్వ ఆలోచనలను వారి ముందుంచారు.

**ఏపీలో పెట్టుబడికి ఎవర్సెండై ఆసక్తి**

మలేషియాకు చెందిన ప్రముఖ నిర్మాణ సంస్థ ఎవర్సెండై కార్పొరేషన్ భెర్హాద్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ తాన్‌శ్రీ ఏ. కె. నాథన్ ముఖ్యమంత్రితో సమావేశం అయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో అత్యాధునిక ఫాబ్రికేషన్ ఫ్యాక్టరీతో పాటు ఇంటిగ్రేటెడ్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు అంశంపై ఇరువురి మధ్యా చర్చ జరిగింది. ఈ ఫ్యాబ్రికేషన్ ఫ్యాక్టరీని విశాఖ లేదా కృష్ణపట్నం లో ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలిస్తున్నట్టు ఎవర్సెండై ఛైర్మన్ వివరించారు. దాదాపు 2 లక్షల చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఈ ఫ్యాబ్రికేషన్ యూనిట్ ను ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్టు ఎవర్సెండై ప్రతిపాదించింది. ఈ కొత్త ఫ్యాక్టరీను వ్యూహాత్మకంగా ముఖ్యమైన ప్రాంతంలో ఏర్పాటు చేసి దేశమంతటా ఫ్యాబ్రికేషన్ ఉపకరణాలను రవాణా చేసేందుకు వీలుగా ఎవర్సెండై ఆలోచన చేస్తోంది. ప్రతిపాదిత పెట్టుబడి ద్వారా రాష్ట్రానికి పరిశ్రమల్లో వృద్ధి, ఉద్యోగావకాశాలు పెద్ద ఎత్తున వచ్చే అవకాశం ఉంది. అటు అమరావతి రాజధాని నిర్మాణంలో మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల్లోనూ భాగస్వామ్యం అవుతామని ఎవర్సెండై ఆసక్తిని తెలిపింది. అలాగే రాష్ట్రంలోని ఐఐటీ తిరుపతి, ఐఐటీ శ్రీ సిటీ వంటి సంస్థలతో కలిసి స్ట్రక్చరల్ ఇంజినీరింగ్ ట్రైనింగ్ సెంటర్ స్థాపనపైనా ఎవర్సెండై ఛైర్మన్ ముఖ్యమంత్రితో చర్చించారు. గతంలో బుర్జ్ ఖలీఫా, పెట్రోనాస్ టవర్ సహా చెన్నై లోని డీఎల్ఎఫ్ డౌన్ టౌన్ తారామణి ప్రాజెక్టు, గుజరాత్ లోని స్టాచ్యూ ఆఫ్ యూనిటీ ఫ్యాబ్రికేషన్ పనుల్లోనూ పాల్గొన్నట్టు ఎవర్సెండై వివరించింది.

# కొత్త పాలసీలతో పెట్టుబడులకు ఏపీ అత్యంత అనుకూలం




**సింగపూర్, జూలై 27 :** పోర్టులు, గ్రీన్ ఎనర్జీ సహా వివిధ రంగాల్లో పెట్టుబడులకు ఏపీలో పుష్కలంగా అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. సింగపూర్ కు చెందిన కంపెనీలు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు వీలుగా ప్రోగ్రెసివ్ పాలసీలు అమల్లో ఉన్నాయని వెల్లడించారు. సింగపూర్ పర్యటనకు వెళ్లిన ముఖ్యమంత్రి చంద్రబాబుతో సింగపూర్‌లో భారత హై కమిషనర్ శిల్పక్ ఆంబులే మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. సింగపూర్ ప్రభుత్వంలో, పారిశ్రామిక వేత్తల్లో సీబీఎన్ బ్రాండ్‌కు ప్రత్యేక గుర్తింపు ఉందని భారత హై కమిషనర్ ముఖ్యమంత్రికి తెలిపారు. వివిధ రంగాల్లో సింగపూర్ సాధించిన ప్రగతి, వృద్ధి, ఆ దేశంలో అమలు చేస్తున్న ప్రభుత్వ పాలసీలు, సింగపూర్‌లో భారతీయుల కార్యకలాపాల గురించి భారత హై కమిషనర్ సీఎంకు వివరించారు. ఆరోగ్య రంగం, గ్రీన్ హైడ్రోజన్, ఏవియేషన్, సెమి కండక్టర్స్, పోర్టులు, పారిశ్రామిక రంగాల్లో సింగపూర్ అనుసరిస్తున్న విధానాలపై తెలియజేశారు.భారత్‌తో సింగపూర్ ప్రభుత్వం మంచి సంబంధాలను కలిగి ఉందని శిల్పక్ అంబులే వివరించారు. భారత్‌లో ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు సింగపూర్ సంస్థలు ఆసక్తిగా ఉన్నాయని భారత హైకమిషనర్ ముఖ్యమంత్రికి తెలిపారు. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందిస్తూ గతంలో సింగపూర్‌తో కలిసి అమరావతి ప్రాజెక్టును చేపట్టామని.. కొన్ని కారణాల వల్ల రాజధాని ప్రాజెక్టు నుంచి సింగపూర్ వైదొలిగిందని అన్నారు. 2019-24 మధ్య జరిగిన పరిణామాలు దీనికి కారణమయ్యాయన్నారు. ప్రస్తుతం తన పర్యటనలో గతంలో జరిగిన అపోహల్ని తొలగించి రికార్డులను సరిచేసేందుకు ప్రయత్నిస్తానని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. అలాగే ఏపీలో వివిధ రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త పాలసీలను, అవకాశాలను భారత హై కమిషనర్‌కు సీఎం వివరించారు. ప్రస్తుతం గ్రీన్ ఎనర్జీ రంగంలో 160 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఇప్పటికే విశాఖలో ఎన్టీపీసీ, కాకినాడలోనూ గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టులు పట్టాలెక్కాయని సీఎం వివరించారు. అలాగే ఇండియా క్వాంటం మిషన్‌లో భాగంగా అమరావతిలో తొలి క్వాంటం వ్యాలీ ఏర్పాటు చేయనున్నట్టు సీఎం తెలియజేశారు. విశాఖలో దిగ్గజ ఐటీ కంపెనీ గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు చేస్తోందని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ప్రత్యేకించి రాయలసీమలో డిఫెన్సు, ఏరో స్పేస్, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్ సంస్థలు ఏర్పాటు చేసేందుకు అనువైన పరిస్థితులు ఉన్నాయని అన్నారు. సింగపూర్ నుంచి భారత్‌కు పెట్టుబడులు రావాలని దీనికి ఏపీ గేట్ వేగా ఉంటుందని ముఖ్యమంత్రి తెలియజేశారు. ఏపీలో పెట్టుబడులకు అవసరమైన సహకారాన్ని అందించాలని సీఎం చంద్రబాబు కోరారు. మరోవైపు సింగపూర్‌లో 83 శాతం మేర పబ్లిక్ హౌసింగ్ ప్రాజెక్టులు ఉన్నాయని భారత హై కమిషనర్ వివరించారు. దీనిపై ఏపీలో చేపడుతున్న హౌసింగ్ ప్రాజెక్టుల గురించి మంత్రి నారాయణ వివరించారు. అలాగే విద్యా రంగంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను, భవిష్యత్ ఆలోచనల్ని ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ భారత హై కమిషనర్‌కు వివరించారు. ఏపీలో ఇప్పటికే ఏర్పాటు అవుతున్న ప్రముఖ విద్యా సంస్థల గురించి తెలిపిన మంత్రి ఏపీకి త్వరలో తరలివచ్చే ప్రతిష్టాత్మక విద్యా సంస్థల ఏర్పాటుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.

**ఏపీ టెక్ నిపుణులకు ప్రత్యేక డిమాండ్**

ఆంధ్రప్రదేశ్‌కు చెందిన టెక్ నిపుణులకు ఆగ్నేయాసియాలో ప్రత్యేకించి సింగపూర్‌లో డిమాండ్ ఉందని భారత హై కమిషనర్ సీఎంకు వివరించారు. అమెరికా తరహాలోనే ఆగ్నేసియాలోని సింగపూర్ లాంటి దేశాల విద్యార్థుల్ని, టెక్ నిపుణుల్ని ఆకర్షిస్తున్నాయని స్పష్టం చేశారు. ఈ అంశంపై సింగపూర్‌లోని భారత రాయబార కార్యాలయం ఏపీ ప్రభుత్వంతో కలిసి పనిచేస్తుందని ముఖ్యమంత్రికి తెలియచేశారు.

సింగపూర్ నుంచి ఏపీలో పెట్టుబడులకు ఉన్న అవకాశాల గురించి ఆయన వివరించారు. ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్ల ఉత్పత్తి, షిప్ బిల్డింగ్, పోర్టు కార్యకలాపాల నిర్వహణ, డేటా సెంటర్ల ఏర్పాటు, ఫార్మా తదితర రంగాల్లో సింగపూర్ కంపెనీలు ఏపీలో పెట్టుబడి పెట్టేందుకు అవకాశాలు ఉన్నాయని సీఎంకు వివరించారు. సింగపూర్ కేంద్రంగా పనిచేస్తున్న ఆసియా పసిఫిక్ దిగ్గజ కంపెనీలు ఎస్టీటీ, కెప్పెల్, కాపిటాల్యాండ్, ఈక్వినిక్స్, పీఎస్ఏ తదితర సంస్థల విస్తరణకు అవకాశాలు ఉన్నట్టు వెల్లడించారు.

ఏఐ, స్టార్టప్‌లు, వైద్య పరికరాల రంగంలో పరిశోధన, ఏపీ, సింగపూర్ యూనివర్సిటీల మధ్య భాగస్వామ్యం కుదుర్చుకునే అంశంపైనా సమావేశంలో చర్చించారు. ఈ సమావేశానికి మంత్రులు నారా లోకేష్, పి.నారాయణ, టీజీ భరత్ సహా ఏపీ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# రాష్ట్రంలో పోర్టులు-నగరాలు-క్రీడల అభివృద్ధే అజెండా

**- సింగపూర్ రెండో రోజు పర్యటనకు సీఎం చంద్రబాబు సన్నద్ధం**

**- ఎయిర్ బస్, హనీవెల్, ఎవర్వోల్ట్ ప్రతినిధులతో సమావేశాలు**

**- సింగపూర్ బిజినెస్ ఫోరం రోడ్ షోలో ప్రసంగించనున్న సీఎం**

**సింగపూర్, జూలై 27 :** ఐదు రోజుల పర్యటన కోసం సింగపూర్ వెళ్లిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం రెండోరోజు పర్యటనలో సింగపూర్ ప్రభుత్వ ప్రతినిధులతో సహా... పలు సంస్థల అధిపతులతో సమావేశం కానున్నారు. నగరాల అభివృద్ధి, క్రీడలు, పోర్ట్ ఆధారిత పరిశ్రమలపై వారితో చర్చిస్తారు. భారత కాలమాన ప్రకారం ఉదయం 7 గంటలకు ట్రెజరీ బిల్డింగ్‌లో సింగపూర్ వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి డాక్టర్ టాన్ సీ లెంగ్‌తో ముఖ్యమంత్రి భేటీ అవుతారు. విద్యుత్, సైన్స్ అండ్ టెక్నాలజీ, పారిశ్రామిక సహకారంపై చర్చిస్తారు. ఉదయం 8.30 గంటలకు ఎయిర్‌బస్ సంస్థ ప్రతినిధులు కృతీవాస్, వేంకట్ కట్కూరితోనూ... అలాగే ఉదయం 9 గంటలకు హనీవెల్ సంస్థ ప్రతినిధులతో సమావేశం కానున్నారు. ఉదయం 9.30 నుంచి 11 గంటల వరకు జరిగే బిజినెస్ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొంటారు. 'నైపుణ్యాల నుంచి సామర్థ్యాల వైపు మరలడం : కార్మిక శక్తిని వేగవంతం చేయడం'అనే అంశంపై చర్చిస్తారు. ఇందులో నేషనల్ యూనివర్శిటీ ఆఫ్ సింగపూర్, నాన్యాంగ్ టెక్నలాజికల్ యూనివర్శిటీ, సింగపూర్ మేనేజ్‌మెంట్ యూనివర్శిటీ, సింగపూర్ యూనివర్శిటీ ఆఫ్ టెక్నాలజీ డిజైన్ విద్యార్థులు పాల్గొంటారు. 11 గంటలకు ఎవర్వోల్ట్ ఛైర్మన్ మిస్టర్ సైమన్ టాన్‌తో సమావేశం అవుతారు.

**అంతర్జాతీయ పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యం..** మధ్యాహ్నం 11.30కు సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్ సందర్శిస్తారు. ఆంధ్రప్రదేశ్‌లో క్రీడల అభివృద్ధి ప్రణాళికలు అనుసంధానించే అంశంపై దృష్టి పెడతారు. మధ్యాహ్నం 1 గంటకు టుయాస్ పోర్ట్ సైట్‌లో పర్యటిస్తారు. ఆంధ్రప్రదేశ్‌లో పోర్ట్ ఆధారిత పారిశ్రామిక అభివృద్ధి, స్మార్ట్ లాజిస్టిక్స్, భారీగా తయారీ, ఎగుమతి మౌలిక సదుపాయాలపై సీఈవో విన్సెంట్ ఆధ్వర్యంలో జరిగే ప్రత్యేక చర్చలో పాల్గొంటారు. సాయంత్రం 4.30 గంటలకు ఆంధ్రప్రదేశ్ - సింగపూర్ బిజినెస్ ఫోరం నిర్వహించే రోడ్ షోకు హాజరవుతారు. సింగపూర్, అంతర్జాతీయ పెట్టుబడిదారుల సమక్షంలో రాష్ట్ర అభివృద్ధి ప్రణాళికలపై ముఖ్యమంత్రి ప్రసంగిస్తారు. సాయంత్రం 6 గంటలకు అదానీ పోర్ట్స్ ఎండీ కరణ్ అదానీతో ప్రత్యేక సమావేశం జరగనుంది. రాష్ట్రంలో పోర్టుల అభివృద్ధి, పెట్టుబడులపై ఇరువురు చర్చిస్తారు.

# భక్తులతో కలిసి అన్నప్రసాదం స్వీకరించిన భారత మాజీ ఉప రాష్ట్రపతి



అన్నప్రసాదం ఎంతో శుచిగా, రుచిగా ఉందని తెలిపారు. శ్రీవారి సేవకులుగా భక్తులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ సహక్తులకు సేవలందించడం ఆనందదాయకమైన విషయమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు భానుప్రకాశ్ రెడ్డి, అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ మైనారిటీ కమిటీ ఛైర్మన్‌గా నసీర్..



**సీఎం చంద్రబాబు,మంత్రి లోకేశ్‌కు ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే**

**మైనారిటీ అభ్యున్నతికి కృషి చేస్తానని వెల్లడి..**

అసెంబ్లీ మైనారిటీ కమిటీ ఛైర్మన్‌గా గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం రాత్రి ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ తనను ఈ పదవికి ఎంపిక చేసిన సీఎం చంద్రబాబు నాయుడు,విద్యా శాఖ మంత్రి లోకేశ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో మైనారిటీ సంక్షేమానికి, అభ్యున్నతికి కృషి చేస్తానని చెప్పారు. మైనారిటీ జీవన ప్రమాణాలు పెంచేందుకు,ఆర్థిక ప్రగతి సాధించేందుకు అసెంబ్లీ వేదికగా చర్యలు తీసుకుంటానని స్పష్టం చేశారు.

# వినుకొండ నియోజకవర్గం లో సుపరిపాలనలో తొలి అడుగులో పాల్గొన్న ఎంపీ లావు , మంత్రి సవిత, మ్మెల్యేలు....



**వినుకొండ లక్ష్మీన్యూస్ జూలై 26 :** నూజెండ్ల మండలం ఐనవోలు గ్రామంలో శనివారం నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి ప్రచారం కార్యక్రమంలో నరసరావుపేట లిపార్లమెంటు సభ్యులు శ్రీ లావు శ్రీకృష్ణదేవరాయలు, మంత్రివర్యులు సవిత, ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు శ్రీ జీవీ ఆంజనేయులు, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ పాల్గొని గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రజల అభిప్రాయాలను తెలుసుకొని కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు.

కూటమి ఏడాది పాలనపై ప్రజలు సంతృప్తితో ఉన్నారని, సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా ప్రభుత్వం అమలు చేస్తుందని, ప్రజలు మెచ్చే విధంగా రాష్ట్రంలో చంద్రన్న నాయకత్వంలో కూటమి ప్రభుత్వం పాలన సాగుతుందని మంత్రి సవిత, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, చీఫ్ విప్ జీవి ఆంజనేయులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జున రావు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మంగళగిరి జూలై 27(లక్ష్యం న్యూస్ )దక్షిణ కొరియాలో జరుగుతున్న ఏషియన్ రోలర్ స్కేటింగ్ సోలోడాన్స్ సబ్ జూనియర్ విభాగంలో సిల్వర్ మెడల్ సాధించిన ప్రధానమంత్రి రాష్ట్రీయ బాలపురస్కార్ అవార్డు గ్రహీత మాత్రపు జెస్సీరాజ్ కు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. మంగళగిరికి చెందిన ఈ యువ స్కేటింగ్ క్రీడాకారిణి అంతర్జాతీయ వేదికపై భారత జెండాను రెపరెపలాడించి మనందరికీ గర్వకారణంగా నిలిచారు. జెస్సీరాజ్ కు అన్నివిధాల ప్రోత్సాహం అందించడం జరుగుతుంది. భవిష్యత్ లో ఆమె మరిన్ని విజయాలు సాధించాలని కోరుకుంటున్నాను.

... నారా లోకేష్‌విద్య, ఐటీ శాఖల మంత్రి

## భవన నిర్మాణ కార్మికునికి ఆర్థిక సాయం...



మంగళగిరి జూలై 27(లక్ష్యం న్యూస్ )నవులూరు పోతురాజు స్వామి గుడి రోడ్డులోని ఆదినారాయణ ఫ్లయాస్ బ్రిక్స్ ఇండస్ట్రీ వద్ద పక్షవాతంతో బాధపడుతూ ఇంటి వద్ద చికిత్స పొందుతున్న మంగళగిరికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు కాముని మంగరావు వైద్య ఖర్చులకు స్థానిక శ్రీ వెంకట త్రివేణి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధినేత, టీడీపీ సీనియర్ నాయకులు బత్తుల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆదివారం 31 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. కంపెనీస్ అధినేత బత్తుల చేతుల మీదగా కార్మికుడు మంగారావుకు నగదు సాయం అందజేశారు. అనంతరం బత్తుల మాట్లాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ స్ఫూర్తితో తాను 15 వేల రూపాయలు, తమ కంపెనీలోని కార్మికులు 16 వేల రూపాయలు కలిపి 31 వేల రూపాయలు బాధిత కార్మికునికి వైద్య ఖర్చులకు సాయం అందజేశామన్నారు. తోటి భవన నిర్మాణ కార్మికుడు అనారోగ్య సమస్యతో బాధపడుతున్న సమయంలో తోటి కార్మికులు కూడా ముందుకు వచ్చి సాయం అందజేయడం అభినందనీయమన్నారు. కార్మికుడు మంగారావుకు ప్రభుత్వం నుంచి సాయం అందే మార్గం ఉంటే తమ వంతు సహకారం అందించి, కార్మికునికి అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ మేస్త్రీలు కృష్ణ, అయ్యప్ప, కొండమ్మ, చామంతి, చిట్టెమ్మ ,చిరంజీవి, ఉమామహేశ్వరరావు, విష్ణు, సురేంద్ర, భువన తదితరులు పాల్గొన్నారు.

### మంగళగిరి గ్రామీణ ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్ కు

### ఎస్పీ సతీష్ కుమార్ అభినందన

### మెమెంటో, ప్రశంసా పత్రం అందజేత



మంగళగిరి జూలై 27(లక్ష్యం న్యూస్)మంగళగిరి గ్రామీణ ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్ ను గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ అభినందించారు. ఇటీవల మంగళగిరి గ్రామీణ పోలీస్ స్టేషన్ పరిధిలో 154 కేసులు ఏకకాలంలో లోక్ అదాలత్ నందు పరిష్కారం అయ్యాయి. ఇందుకు ఎస్పీ సతీష్ కుమార్ మంగళగిరి గ్రామీణ ఎస్సై చిరుమామిళ్ల వెంకట్ ను అభినందించారు. ఎస్పీ చేతుల మీదుగా ప్రశంసా పత్రం, మెమెంటో అందుకున్న సందర్భంగా డీఎస్పీ మురళీకృష్ణ సిఐ శ్రీనివాసరావు ఎస్ఐ వెంకట్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఎస్సై వెంకట్ తో పాటు రూరల్ పోలీస్ స్టేషన్ సిబ్బందిని ఎస్పీ సతీష్ కుమార్ అభినందించారు.

## జనసేన ఆధ్వర్యంలో అబ్దుల్

## కలాంకు ఘన నివాళి



బాపట్ల జూలై 27( లక్ష్యం న్యూస్) జనసేన పార్టీ ఆధ్వర్యంలో దివంగత మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 9వ వర్ధంతిని పురస్కరించుకుని ఈరోజు ఘనంగా నివాళులర్పించారు. స్థానిక మున్సిపల్ ఆఫీసు సమీపంలోని అబ్దుల్ కలాం విగ్రహానికి జనసేన పార్టీ సభ్యులు పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకుడు విన్నకోట సురేష్ మాట్లాడుతూ, డాక్టర్ అబ్దుల్ కలాం దేశానికి అందించిన సేవలను కొనియాడారు. ఆయన రాష్ట్రపతిగా, ప్రముఖ క్షిపణి శాస్త్రవేత్తగా దేశాభివృద్ధికి ఎనలేని కృషి చేశారని సురేష్ గుర్తు చేశారు. భారతదేశపు అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్న గ్రహీత అయిన కలాం, మిస్సైల్ మెన్ ఆఫ్ ఇండియా, గా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందారు, అని ఆయన అన్నారు. నేటి యువత అబ్దుల్ కలాం జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని విన్నకోట సురేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైల్వే బోర్డు నెంబర్ రాజేష్ పాల్గొన్నారు. అనంతరం ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు మాసా కళ్యాణ్ చక్రవర్తి, విష్ణు మొలకల చంద్రశేఖర్, గొట్టిపాటి శ్రీకృష్ణ, ఏసోబు, తదితర జనసైనికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మద్యం అధిక ధరలకు విక్రయిస్తే షాపుల సీజ్

### -గుంటూరు జిల్లా ఎక్సైజ్

### సూపరింటెండెంట్ శ్రీనివాసులు హెచ్చరిక



మంగళగిరి జూలై 27(లక్ష్యం న్యూస్)మంగళగిరి:మద్యం అధిక ధరలకు విక్రయిస్తే షాపులను సీజ్ చేస్తామని,ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించిన బార్ అండ్ రెస్టారెంట్ , వైన్ షాప్ యజమానులపై కఠిన చర్యలు తప్పవని గుంటూరు జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాసులు హెచ్చరించారు. మంగళగిరి ఎక్సైజ్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం నూతన ఎక్సైజ్ పాలసీ ప్రకటించి%శీ%దని, అందులో భాగంగా మంగళగిరిలోని వైన్ షాపులు, బార్ అండ్ రెస్టారెంట్ యజమానులతో సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. టెక్నాలజీ సాయంతో ఎక్సైజ్ ఐ యాప్ నిఘానేత్రం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా బార్ అండ్ రెస్టారెంట్లు, వైన్ షాపులను మానిటరింగ్ చేస్తామని తెలిపారు. గుంటూరు, పల్నాడు జిల్లాలు అన్ని బార్ అండ్ రెస్టారెంట్లు, వైన్ షాపుల్లో సీసీ కెమెరాలు ఉపయోగిస్తామని, ఎలాంటి అవతవకలు ఉన్నా ఈ ఎక్సైజ్ ఐ యాప్ ద్వారా రాష్ట్ర కార్యాలయానికి పంపిస్తుందన్నారు. మద్యం అమ్మకాల్లో ఎటువంటి అవతవకలు జరగకూడదనే ప్రభుత్వం ఈ యాప్ ను ప్రవేశపెట్టిందన్నారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై నేటి వరకు 2458 కేసులు నమోదు చేసి 1451 మందిని అరెస్ట్ చేసినట్టు తెలిపారు. 3011 లీటర్ల అక్రమ మద్యం స్వాధీనం చేసుకున్నామని, 1.0144 ఎండిఎంఏ డ్రగ్ స్వాధీనం చేసుకుని 25 వాహనాలను ను సీజ్ చేశామని తెలిపారు. 847 బెల్ట్ షాపులను గుర్తించి 849 మంది అరెస్ట్ చేసినట్లు తెలిపారు. 2,392 లీటర్ల అక్రమ మద్యం, 239 లీటర్ల బీరు బాటిళ్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. ఇక బహిరంగంగా మద్యం సేవించే వారిపై 423 కేసులు నమోదు చేసి 433 మందిని అరెస్ట్ చేశామన్నారు. తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, గోవా రాష్ట్రాల నుంచి నుండి నాన్ పెయిడ్ లిక్కర్ తీసుకొచ్చి విక్రయిస్తున్న 206 మందిని ఎన్డీపిఎల్ చట్ట%శీ% కింద కేసు నమోదు చేసి బైండోవర్ చేసినట్లు తెలిపారు.అలాగే గత ఐదేళ్లుగా గంజాయి విక్రయాలకు పాల్పడుతున్న 77 మందిని బైండోవర్ చేసామని, అందులో ఐదుగురు తిరిగి గంజాయి విక్రయిస్తుంటే వారికి రూ.35 వేల రూపాయల చొప్పున జరిమానాలు విధించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ సీఐ వీరాంజనేయులు పాల్గొన్నారు.

# చంద్రబాబు కష్టమంతా రాష్ట్రప్రగతి.... భావితరాల క్షేమం కోసమే : ప్రత్తిపాటి

**- పనిచేసే ప్రభుత్వానికి... ప్రజల్ని విస్మరించిన దోపిడీదారులకు బేధాన్ని గుర్తించండి :ప్రత్తిపాటి**

**- దేశంలో ఏ నాయకుడు ఇవ్వని సంక్షేమం చంద్రబాబు ప్రజలకు అందిస్తున్నారు : ప్రత్తిపాటి.**

**- ఒక్క బొప్పూడిలోనే సంవత్సరానికి రూ.4కోట్ల పించన్లు అందిస్తున్నారు : ప్రత్తిపాటి.**

**- రూ.90 లక్షలకు పైగా తల్లికి వందనం సాయం పంపిణీచేశారు : ప్రత్తిపాటి.**

**- ఏపీ ప్రగతిని కాంక్షించే సింగపూర్ సహకారం, పెట్టుబడులకోసమే ముఖ్యమంత్రి సింగపూర్ వెళ్లారు : ప్రత్తిపాటి.**

**- బొప్పూడిలో రూ.81.40 లక్షల జలజీవన్ మిషన్ నిధులతో చేపట్టిన మంచినీటి చెరువు పునరుద్ధరణ పనులకు శంఖుస్థాపన ప్రత్తిపాటి**



చిలకలూరిపేట జూలై 27 (లక్ష్యం న్యూస్):: చంద్రబాబు నాయకత్వంలో ఏ రాష్ట్రంలో లేని సంక్షేమం ప్రజలకు అందుతోందని, తల్లికి వందనం సాయం, పింఛన్ల పంపిణీలో చేతికి ఎముకలేకుండా ప్రభుత్వం ప్రజలసంక్షేమానికి పాటుపడుతోందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. సుపరిపాలనలో తొలి అడుగు : ఇంటింటికీ తెలుగుదేశంలో భాగంగా చిలకలూరిపేట మండలం బొప్పూడి, రాజాపేట, కొత్త రాజాపేట గ్రామాలలో ప్రత్తిపాటి పర్యటించారు. బొప్పూడిలో అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేసిన అనంతరం... రాజాపేట, కొత్తరాజాపేటలో పర్యటించిన ప్రత్తిపాటి రూ.4లక్షలతో నిర్మించిన సీసీరోడ్లు ప్రారంభించారు.

**సుదీర్ఘ ప్రభుత్వం.. సమర్థ నాయకత్వంతోనే ప్రజల జీవితాల్లో మార్పులు**

రాష్ట్ర ప్రగతి.. మీ బిడ్డల భవిష్యత్ కోసం చంద్రబాబు కష్టపడుతున్నారనే వాస్తవాన్ని ప్రజలు గుర్తించాలని, రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడం కోసమే ముఖ్యమంత్రి సింగపూర్ పర్యటన చేపట్టారని ప్రత్తిపాటి చెప్పారు. సుదీర్ఘకాలం ఒకే ప్రభుత్వం, సమర్థవంతమైన నాయకత్వంతోనే పేదల జీవితాల్లో గొప్ప మార్పువస్తుందని, రాష్ట్రం కూడా అన్నివిధాల అభివృద్ధి చెందుతుందని ప్రత్తిపాటి పునరుద్ఘాటించారు. చంద్రబాబు నాయకత్వంతోనే రాష్ట్రపురోగతి సాధ్యమన్న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై ప్రజలు ఆలోచించాలని ప్రత్తిపాటి సూచించారు. ప్రభుత్వాలు మారితే నష్టం ప్రజలకు..రాష్ట్రానికేననే నిజం గ్రహించాలన్నారు. గతపాలకులు రోడ్లను పట్టించుకోకుండా గాలికి వదిలేస్తే, కూటమిప్రభుత్వం వచ్చినవెంటనే రోడ్లనిర్మాణం, మరమ్మతులపై దృష్టిపెట్టిందన్నారు.

**ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దుతో ప్రజల ఆస్తులు రక్షించిన నాయకుడు చంద్రబాబు...**

జగన్ ప్రత్యేకంగా ప్రజల ఆస్తుల్ని కాజేయడానికే ల్యాండ్ టైటిల్ యాక్ట్ అమలు చేశాడని, అలాంటి దుర్మార్గపు చట్టాన్ని అధికారంలోకి వచ్చిన నెలలోనే చంద్రబాబు రద్దుచేశారని ప్రత్తిపాటి చెప్పారు. ఆ చట్టం రద్దుతో ప్రజల ఆస్తులు..భూముల్ని రక్షించిన నాయకుడు చంద్రబాబు అన్నారు. గత ప్రభుత్వం జాతీయ రహదారి విస్తరణతో భూములు కోల్పోయిన వారికి తీవ్ర అన్యాయం చేసిందన్న ప్రత్తిపాటి... తాను ఎమ్మెల్యే అయ్యాకే డిజైన్ మార్పించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేశానన్నారు. వినాయకుడి గుడి, దర్గా, ఇతర ప్రభుత్వ భవనాలు పడగొట్టకుండానే జాతీయ రహదారి నిర్మాణం అలైన్ మెంట్ మార్పించి, విస్తరణ చేపట్టడం జరిగిందన్నారు. 695 మంది తల్లులకు రూ.90లక్షలకు పైగా తల్లికి వందనం సాయం ప్రభుత్వం అందించిందన్నారు. సంవత్సరానికి రూ.4కోట్ల పింఛన్లు ప్రభుత్వం గ్రామస్తులకు అందిస్తోందన్నారు.

**రూ.81.40 లక్షలతో బొప్పూడి గ్రామ తాగునీటి సమస్య పరిష్కరించాం..**

ప్రజలకోసం ఆలోచించే వారికి.. వారిని నిర్లక్ష్యం చేసేవారికి మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. గత పాలకులు ప్రజల సమస్యలను..వారి విన్నపాలను పూర్తిగా విస్మరించి, తమకు తోచిన విధంగా పనిచేశారన్నారు. జల్ జీవన్ మిషన్ కింద రూ.81.40లక్షలతో చేపట్టిన మంచినీటి సరఫరా పథకాన్ని పునరుద్ధరించామని, కోనాయకుంటను మంచినీటిచెరువుగా మార్చి, వాటర్ ట్యాంక్ నిర్మించి ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించనున్నామని ప్రత్తిపాటి చెప్పారు. ఓగేరువాగులో పూడిక తీత పనులు ఇప్పటికే మొదలయ్యాయన్నారు. బొప్పూడి గ్రామపరిధిలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందేలా లిఫ్ట్ నిర్వహణను సమర్థవంతమైన ప్రైవేట్ కంపెనీకి అప్పగించనున్నట్టు ప్రత్తిపాటి చెప్పారు. గ్రామానికి చెందిన సంపన్నులు పీ-4లో భాగస్వాములు కావాలని, పేద కుటుంబాల్ని దత్తత తీసుకొని, వారి ఉన్నతికి సహకరించాలని ప్రత్తిపాటి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు నెల్లూరి సదాశివరావు, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, గుర్రం నాగపూర్ణ చంద్రరావు,జవ్వాజి మధన్ మోహన్, కందుల రమణ, అంబటి సొంబాబు, గుంటూ కోటేశ్వరరావు, గుంటూ సుబ్బారావు, గంజి శ్రీనివాసరావు, గోపాలం శ్రీనివాసరావు, ఇబ్రహీం , జున్ను బాబు, యంపరాల కృష్ణ, బిక్షాలు, మహిళా నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# జగన్ సృష్టించిన ఆర్థిక సమస్యలే, నేటికీ ప్రజా సంక్షేమానికి, రాష్ట్రప్రగతికి అడ్డంకిగా మారాయి : ప్రత్తిపాటి

**- ప్రజలకు మేలుచేయాలన్న ముఖ్యమంత్రి ఆలోచనలకు సరిపడా ఆదాయం లేదు.**

**- వస్తున్న ఆదాయం జీతాలు.. గతపాలకులు చేసిన అప్పుల వడ్డీలకే సరిపోతోంది.**

**- నాదెండ్ల పీ.ఏ.సీ.ఎస్ లో గత ప్రభుత్వంలో రూ.300కోట్ల మోసం జరిగింది.**

**- గత పాలకులు ప్రజల్నే కాక బ్యాంకుల్ని మోసగించి, వేలకోట్లు కాజేశారు.**

**- పీ.ఏ.సీ.ఎస్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్న ప్రత్తిపాటి.**



**నాదెండ్ల జులై 27 (లక్ష్యం న్యూస్):**నాదెండ్ల పీ.ఏ.సీ.ఎస్ లో గత ప్రభుత్వంలో రూ.300కోట్ల మోసం జరిగిందని, జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజల్నే కాక, బ్యాంకుల్ని కూడా మోసగించిందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారు. కూటమిప్రభుత్వం సమగ్రవిచారణ జరిపి, ప్రజల సొమ్ము తిన్నవాళ్ల ఆటకట్టిస్తుందన్నారు. నాదెండ్లలో ఆదివారం జరిగిన పీ.ఏ.సీ.ఎస్ త్రీమెన్ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ప్రత్తిపాటి మాట్లాడారు.

**కొందరు అధికారుల్లో ఇంకా పాతవాసనలు పోలేదు..**

నాదెండ్ల మండలపరిధిలోని సొసైటీపరిధిలో 10 గ్రామాలున్నాయని, ఆయా గ్రామాల పరిధిలోని రైతులకు ఇబ్బందులు లేకుండా ఎరువులు పంపిణీ చేయాలని, రుణాలుకూడా సకాలంలో అందించాలని ప్రత్తిపాటి సూచించారు. రైతులవద్ద ఉన్న పొగాకు మొత్తం కొనాలనే ఆలోచనలోనే ప్రభుత్వం ఉందన్న ప్రత్తిపాటి, ఆర్థిక సమస్యలవల్లే కొంత తాత్సారం జరుగుతోందన్నారు. అధికారులు ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా కొనుగోళ్లను వేగవంతం చేయాలన్నారు. నిర్లక్ష్యంగా, నిస్తేజంగా వ్యవహరిస్తున్న యంత్రాంగాన్ని ముఖ్యమంత్రి కొంతవరకు గాడిలో పెట్టారన్న ప్రత్తిపాటి, ఇప్పటికీ కొందరు అధికారుల్లో గతప్రభుత్వ వాసనలు పోలేదన్నారు. అభివృద్ధి.. సంక్షేమం విషయంలో కొందరు అధికారులు నిమ్మకు నీరెత్తినట్టుగానే వ్యవహరిస్తున్నారన్నారు.

**ప్రజలకు మంచిచేయాలన్న ముఖ్యమంత్రి సంకల్పానికి, గత ప్రభుత్వ ఆర్థిక సమస్యలే అడ్డంకిగా మారాయి**

జగన్ చేసిన అప్పులు తప్ప... రాష్ట్రానికి ఆదాయం లేకుండా పోయిందన్న ప్రత్తిపాటి, పెట్టుబడుల సాధనతో పాటు, రాష్ట్ర ఆదాయం పెంపుకోసం ముఖ్యమంత్రి తీవ్రంగా శ్రమిస్తున్నారన్నారు. ప్రభుత్వానికి వచ్చే అరకొర ఆదాయం జీతాలు.. వడ్డీలకే సరిపోతోందన్నారు. ప్రజలకు మరింత మేలుచేయాలన్న ముఖ్యమంత్రి సంకల్పానికి గత పాలకులు చేసిన ఆర్థిక విధ్వంసం పెద్ద అడ్డంకిగా మారిందని ప్రత్తిపాటి చెప్పారు. ఎన్ని సమస్యలున్నా ప్రజలకు అందించే సంక్షేమంలో చంద్రబాబు ఎక్కడా రాజీపడటం లేదన్నారు. రైతులు కష్టాల్లోఉన్నారన్న ప్రత్తిపాటి... నీటి వసతికోసం నియోజకవర్గవ్యాప్తంగా వాగుల్ని బాగుచేయడంతో పాటు, లిఫ్టుల ఆధునికీకరణ పనులు చేపట్టామన్నారు.

**నాయకుల మధ్య ఐక్యత, సమన్వయం ఉంటేనే అభివృద్ధి, విజయం సాధ్యం**

గ్రామాల అభివృద్ధికోసం నాయకులంతా ఒకేతాటిపై నిలవాలని, ఆధిపత్య ధోరణిని విడనాడాలని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. విబేధాలు.. గ్రూపులున్న చోట కఠిన నిర్ణయాలే తీసుకుంటానని, ప్రతి ఎన్నికలో టీడీపీ విజయం సాధించాలంటే పార్టీలు, వర్గాలకు అతీతంగా అందరూ ఒకేమాటపై నిలవాలన్నారు. సమన్వయం, ఐక్యతతోనే నియోజకవర్గ అభివృద్ధి, ప్రజాసంక్షేమం సాధ్యమవుతుందన్నారు. 2014-19లో రూ.4వేలకోట్లకు పైగా నిధులతో నియోజకవర్గాన్ని అభివృద్ధిచేసినా నాయకుల మధ్య విబేధాలు, అనైక్యతవల్లే గత ఎన్నికల్లో ఓడిపోయామని ప్రత్తిపాటి తెలిపారు. ప్రభుత్వాలు మారితే ప్రజలతో సహా అందరికీ నష్టమనే నిజాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. నియోజకవర్గంలో మరోజెండా ఎగరకుండా ఉండాలంటే పార్టీఅధిష్టానం ఆదేశాలు, ఆలోచనల ప్రకారమే అందరూ నడుచుకోవాలని, వ్యక్తిగత ఆలోచనలు, స్వార్థ రాజకీయాలు వదిలేయాలని ప్రత్తిపాటి తేల్చిచెప్పారు.

రైతుల రుణాల విషయంలో పారదర్శకంగా వ్యవహరించండి..

సొసైటీలో రూ.6 వేలకోట్ల నిధులున్నాయని, వాటిని వ్యవసాయ, వ్యాపార అవసరాలకు సక్రమంగా వినియోగించాలని, రైతులకు రుణాల అందచేతలో పారదర్శకంగా వ్యవహరించాలని ప్రత్తిపాటి నూతన పాలకవర్గానికి సూచించారు. సొసైటీ అధ్యక్షునిగా సౌమ్యుడు, వివాదరహితుడు అయిన నల్లమోతు హరిబాబును, సభ్యులుగా చెంచు ఆంజనేయులు (జనసేన), లక్ష్మా రెడ్డిని నియమించడం జరిగిందన్నారు.

**రైతులకు మేలు చేయడంలో ముందుంటాను : నల్లమోతు హరిబాబు**

సొసైటీ తరుపున రైతాంగానికి మేలుచేయడానికి ఎప్పుడూ ముందుంటానని, ఆ విషయంలో బ్యాంకులు కూడా సహకరించాలని సొసైటీ నూతన అధ్యక్షులు నల్లమోతు హరిబాబు కోరారు. సొసైటీ సేవల్ని మరింత విస్తరిస్తామని, రైతులకోసం కొత్త ఆలోచనలు కార్యరూపంలో పెడతామని చెప్పారు. తనను సొసైటీ అధ్యక్షునిగా ఎన్నుకున్నవారికి.. కీలక బాధ్యతలు అప్పగించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావుకి కృతజ్ఞతలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియచేస్తున్నట్టు హరిబాబు చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నెల్లూరి సదాశివరావు, గుర్రం నాగ పూర్ణచంద్ర రావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, బండారుపల్లి సత్యనారాయణ, జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు, పఠాన్ సమాధ్ ఖాన్, జయరామిరెడ్డి, కందుల రమణ, మద్దినేని సుబ్బారావు, కోడె హనుమంతరావు, కందిమళ్ల రఘురామారావు , వీర రెడ్డి , దగ్గుమల్లి హరిగోపాల్, పెంట్యాల శేషయ్య, శరత్ , రామారావు నెల్లూరి, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, రైతులు, తదితరులున్నారు.

# మాతృభూమికి సేవ చేద్దాం రండి

**పీ-4 ద్వారా పేదరికాన్ని జయిద్దాం**
**అందరి సహకారంతోనే ముందడుగు**
**చాంబర్ ఆఫ్ కామర్స్ సమావేశంలో గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్**



**గుంటూరు జులై 27 లక్ష్యం ప్రతినిధి**పీ-4 తో మాతృభూమికి సేవ చేసే అవకాశం కలుగుతుందని, ఇందులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ పిలుపునిచ్చారు. నగరంలోని ఫ్యాన్సీ కళ్యాణ మండపంలో చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశానికి ఎమ్మెల్యే నసీర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పీ-4 కార్యక్రమం గేమ్ చేంజర్ అని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా సమాజంలో పేదరిక నిర్మూలన చేపట్టాలనేదే లక్ష్యమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ బంగారు కుటుంబాల్ని దత్తత తీసుకొని తమ వంతుగా సహకారం అందించాలని పిలుపునిచ్చారు. చాంబర్స్ చాంబర్ ఆఫ్ కామర్స్ లో ఉన్న 32 విభాగాల వారు ఒక్కొక్కరు 100 బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవాలని కోరారు. కేవలం ఆర్థికపరంగా సహకారమే కాకుండా బంగారు కుటుంబాలకు నైతికంగానూ మద్దతు ఇవ్వడం ద్వారా వారి జీవన ప్రమాణాలు పెంచేందుకు దోహదం అవుతుందని, ఈ దిశగా ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలని ఆయన పేర్కొన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో 25 వేల బంగారు కుటుంబాలు ఉన్నాయని, ఆయా కుటుంబాల ఆర్థిక ప్రగతికి తాము ముందడుగు వేశామని తెలిపారు. ఈ మహత్తరకార్యంలో ప్రతి ఒక్కరినీ భాగస్వాములు చేసేందుకు పిలుపునిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆతుకూరి ఆంజనేయులు, ఏల్చూరి వెంకటేశ్వర్లు, కొనకళ్ళ సత్యం, కొత్తూరు వెంకట్, జుజ్జూరి శేష ప్రభాకర్, రామకృష్ణ, చక్రి, శివ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర జిల్లాలో పైన ముఖ్యమంత్రి చూపిస్తున్న ఆధారణకునిదర్శనమే అశోక్ గజపతి రాజుకు గవర్నర్ ప్రాధాన్యత ఇచ్చారన్న ఎమ్మెల్యే:: పి గణబాబు



గోపాలపట్నం, లక్ష్యం ప్రతినిధి జులై 27 ::విశాఖ పశ్చిమ నియోజకవర్గం కార్యాలయంలో ప్రభుత్వ విప్ , పి.గణబాబు మీడియా సమావేశం లో మాట్లాడుతూఉత్తరాంధ్ర జిల్లాలపై మన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు చంద్రబాబునాయుడు చూపిస్తున్న ఆధారణకు నిదర్శనమే అశోక్ గజపతి రాజుకు గవర్నర్ గా ప్రాధాన్యత ఇవ్వడం ఆనందదాయకరమని అని అన్నారు.ఉత్తరాంధ్ర ప్రాంత అభివృద్ధికి కూడా ఎంతగానో సహకరిస్తున్న చంద్రబాబు నాయుడి కృతజ్ఞతలు అని తెలిపారు.రాష్ట్రంలో కేంద్రంలో పూసపాటి అశోక్ గజపతి రాజు ఒక సముచిత స్థానం కల్పించడం బట్టి మనకు ఎంత ప్రధాన్యతను కల్పిస్తున్నారు అని తెలియజేశారు. విశాఖలో ఒక ఎలేవేటెడ్ తో కూడిన మెట్రో కారిధార్ నిర్మించడం మన ప్రాంతానికి ఇచ్చే ప్రాధాన్యత ఎంతో గుర్తు చేస్తోంది.విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ పరం అవుతోందనే అపోహ నుండి, ప్రధాన మంత్రితో మాట్లాడి దానికి నిధులు కేటాయించి ఉత్పత్తి సామార్థ్యం పెంపొందించిన ఘనత ముఖ్యమంత్రి చెందుతుందని అన్నారు,రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా.. సంపద సృష్టించాలనే సదుద్దేశ్యంతో ఆ ఇబ్బందులను అధిగామిస్తున్నారాని అన్నారు.ఒకప్పుడు ఒకటి కి జీతాలు వొచ్చే పరిస్థితి లేదు కాని కూటమి పాలనలో ఎడాది పాలన లోనే జీతాలతో పాటు, పేద ప్రజలకు పెంక్షన్ లు కూడా అందిస్తున్నాం అని తెలియజేశారు.అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు కేటాయిస్తున్నా కేంద్ర ప్రభుత్వం కూడా బాగా సహకరిస్తోంది అన్నారు.ఈ ఏడాది అభివృద్ధి పాలనపై ప్రజల తరుపున ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలుపుతున్నాం మని మీడియా సమావేశంలో పి.గణబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గున్న.టీడీపీ కార్పొరేటర్లు దాడి వెంకట రమేష్ బొమ్మిడీ రమణ టీడీపీ నాయకులు లిసరిపిన్ని సత్తిరాజు , బొడ్డెటి విజయ్ , మూర్తి పట్నాయక్ ,వై.తిరుమల రావు , యలమంచిలి ప్రసాద్ , నరవ అనూష , పెప్సీ రమణ , శరగడం అరుంకుమార్ , మొదలగున్నవారు పాల్గొన్నారు.

## విశాఖ జనసేన పార్టీ కార్యాలయంలో స్టాండింగ్ కమిటీ ఎన్నికలకు సంబంధించిన అంశాలపై చర్చించిన : విశాఖ జనసేన ఎమ్మెల్యేలు, రాష్ట్ర చైర్మన్





విశాఖపట్నం, లక్ష్యం ప్రతినిధి జూలై 27::జనసేన పార్టీ విశాఖ నగర కార్యాలయంలో జనసేన పార్టీ విశాఖ నగర అధ్యక్షులు, ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ , రూరల్ అధ్యక్షులు, పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర చైర్మన్ శివశంకర్ ఆధ్వర్యంలో ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ నియోజకవర్గాల ఇంచార్జి లు, జీవీఎంసీ కార్పొరేటర్ లు హాజరయ్యారు.ఈ సమావేశంలో ముఖ్యంగా రానున్న స్టాండింగ్ కమిటీ ఎన్నికలకు సంబంధించిన అంశాలపై చర్చించారు.

అదేవిధంగా వివిధ నియోజకవర్గాల సంబంధించిన అంశాలపై కూలంకుశంగా మాట్లాడారు. గౌరవ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలు ,సిద్ధాంతాలు అనుగుణంగా రాబోయే రోజుల్లో చేపట్టబోయే వివిధ అంశాలపై పార్టీ సంస్థాగత నిర్మాణం కమిటీలు సంబంధించిన అంశాలను కూడా చర్చించారు .కార్యక్రమంలో నియోజవర్గ ఇన్చార్జీలు ఉషాకిరణ్,ప్రశాంతి ,సందీప్ , శివ ప్రసాద్ రెడ్డి , జి ఎం సి డిప్యూటీ మేయర్ గోవింద రెడ్డి , జి ఎం సి జనసేన ఫ్లోర్ లీడర్ వసంతలక్ష్మి , మాజీ కార్పొరేటర్లు బెహరా భాస్కరరావు , నాగరాజు , సాదిక్, ఉషశ్రీ,, లీలావతి, మేరీ జోన్స్ , సూర్య కుమారీ, ఇతర కార్పరేటర్లు పాల్గొన్నారు

## అమ్మవారి సన్నిధిలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ధీరజ్ సింగ్ ఠాకూర్ దంపతులు



ముందుగా ఆలయానికి విచ్చేసిన వారికి ఆలయ కార్య నిర్వహణ అధికారి వి కే శీనా నాయక్, వేద పండితులు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి దంపతులకు అమ్మవారి దర్శనం కల్పించిన అనంతరం, న్యాయమూర్తి దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం కార్యనిర్వాహణ అధికారి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి దంపతులకు వేద ఆశీర్వచన మండపంలో వేద పండితులు చేత వేద ఆశీర్వచనం చేయించి అమ్మవారి చిత్రపటాన్ని ప్రసాదాన్ని వారికి అందజేయడం జరిగింది. అనంతరం మల్లేశ్వర స్వామి వారి ఆలయానికి వెళ్లే మార్గంలో ఉన్న అద్దాల మండపం లో శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల పవళింప సేవలో పాల్గొన్నారు . ఇంద్రకీలాద్రి కొండపైన ఉన్నంతసేపు ఆలయ విశిష్టత శ్రీ అమ్మవారికి జరిగే నిత్య పూజలు, అమ్మవారికి జరిగే కైకర్యాది సేవలు ,ఆలయ అభివృద్ధి గురించి కార్యనిర్వాహణాధికారి నుండి తెలుసుకొని కార్యనిర్వహణ అధికారి చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, భక్తులు స్పందిస్తున్న వసతి సౌకర్యాలపై ప్రధాన న్యాయమూర్తి అభినందనలు తెలియజేశారు.

## నలుగురు జూదరుల అరెస్ట్

**-రూ.14,590 నగదు స్వాధీనం**

**- చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు**

**-రూరల్ ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్ హెచ్చరిక**

మంగళగిరి జూలై 27(లక్ష్యం న్యూస్)మంగళగిరి:మంగళగిరి -తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి యర్రబాలెం లోని శివారు ప్రాంతంలో పేకాట ఆడుతున్న నలుగురు జూదరులను మంగళగిరి రూరల్ పోలీసులు ఆదివారం అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.14,590ల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా మంగళగిరి రూరల్ ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్ మాట్లాడుతూ... పేకాటలో పట్టుబడిన నలుగురు నిందితులపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరచనున్నట్లు తెలిపారు. మంగళగిరి రూరల్ స్టేషన్ పరిధిలో పేకాట, కోడి పందాలు, ఇతర జూదాలతో పాటు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

### తిమ్మాపురం వద్ద రోడ్డు ప్రమాదం

**ముగ్గురు పరిస్థితి విషమం.. ఎస్ ఐ టి శివరామకృష్ణ**



యడ్లపాడుజులై 27 (లక్ష్యం న్యూస్): 16వ నెంబర్ జాతీయ రహదారి తిమ్మాపురం నుండి తాతపూడి వరకు నిర్మించిన బైపాస్ రోడ్డులో తిమ్మాపురం కొత్త బ్రిడ్జి వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. ఎస్ ఐ టి శివరామకృష్ణ తెలిపిన సమాచారం మేరకు తిమ్మాపురం కొత్త బ్రిడ్జి మీద చిలకలూరిపేట నుండి గుంటూరు వైపు వెళ్తున్న బుల్లెట్ వాహనం అదుపు తప్పి డివైడర్ ను ఢీ కొట్టగా బుల్లెట్ పై ప్రయాణిస్తున్న ముగ్గురు వ్యక్తులు గాయపడ్డారని ముగ్గరి పరిస్తితి విషమంగా ఉందని ప్రస్తుతం గుంటూరు గవర్నమెంట్ హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్నారని తెలిపారు. వారి స్వగ్రామం మేడికొండూరు మండలం పాలడుగు గ్రామం గా తెలిసింది. ముగ్గురు స్పృహ లో లేనందున వారి పూర్తి వివరాలు తెలియరాలేదని. వారి స్టేట్మెంట్ రాగానే కేసు నమోదు చేయడం జరుగుతుందని ఎస్ ఐ టి శివరామకృష్ణ తెలిపారు.

## జనసేన ఆధ్వర్యంలో అబ్దుల్ కలాంకు ఘన నివాళి



బాపట్ల జూలై 27( లక్ష్యం న్యూస్) జనసేన పార్టీ ఆధ్వర్యంలో దివంగత మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 9వ వర్ధంతిని పురస్కరించుకుని ఈరోజు ఘనంగా నివాళులర్పించారు. స్థానిక మున్సిపల్ ఆఫీసు సమీపంలోని అబ్దుల్ కలాం విగ్రహానికి జనసేన పార్టీ సభ్యులు పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకుడు విన్నకోట సురేష్ మాట్లాడుతూ, డాక్టర్ అబ్దుల్ కలాం దేశానికి అందించిన సేవలను కొనియాడారు. ఆయన రాష్ట్రపతిగా, ప్రముఖ క్షిపణి శాస్త్రవేత్తగా దేశాభివృద్ధికి ఎనలేని కృషి చేశారని సురేష్ గుర్తు చేశారు. భారతదేశపు అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్న గ్రహీత అయిన కలాం, మిస్సైల్ మెన్ ఆఫ్ ఇండియా, గా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందారు, అని ఆయన అన్నారు. నేటి యువత అబ్దుల్ కలాం జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని విన్నకోట సురేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైల్వే బోర్డు నెంబర్ రాజేష్ పాల్గొన్నారు. అనంతరం ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు మాసా కళ్యాణ్ చక్రవర్తి, విష్ణు మొలకల చంద్రశేఖర్, గొట్టిపాటి శ్రీకృష్ణ, ఏసోబు, తదితర జనసైనికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భావపురి రియల్ ఎస్టేట్ నూతన కార్యవర్గం ఎన్నిక



బాపట్ల జులై 27 ( లక్ష్యం న్యూస్)భావపురి రియల్ ఎస్టేట్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ బాపట్ల నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం బాపట్లలోని ఎన్జీవో హోం నందు ఆదివారం నాడు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బాపట్లలోని ప్రముఖ రియల్ ఎస్టేట్ బిల్డర్స్, ప్రముఖ రియల్ ఎస్టేట్ వెంచర్ సభ్యులు మరియు రియల్ ఎస్టేట్ అసోసియేషన్ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ గా తోట కృష్ణమూర్తి, వైస్ ప్రెసిడెంట్ గా నర్రా శ్రీనివాసరావు, సెక్రటరీగా మొవ్వ రమేష్ బాబు, జాయింట్ సెక్రటరీగా ఎస్కే సుభాని, ట్రెజరర్ గా ఒంగోలు రత్తయ్య, కార్యవర్గ సభ్యులుగా మరియు గౌరవ అధ్యక్షులుగా తిమ్మడి శ్రీనివాసరావు ఈ సందర్భంగా ప్రమాణ స్వీకారం చేశారు.

### తైక్వాండోలో విజేతలకు అభినందనలు



తెనాలి జులై27(లక్ష్యం న్యూస్)ఈనెల 19, 20 తేదీల్లో రేపల్లెలో జరిగిన గుంటూరు జిల్లా ఐదవ తైక్వాండో ఛాంపియన్షిప్ లో గుంటూరు జిల్లా నుండి 170 మంది క్రీడాకారులు పాల్గొనగా, వీరిలో తెనాలి కె ఎస్ ఆర్ అకాడమీ నుంచి 23 మంది ప్రతిభ కనబరిచి 15 బంగారు,6 వెండి,2 కాంస్య పతకాలు సాధించారని,ఆగస్టులో జరగబోయే రాష్ట్ర స్థాయి తై క్వాండో ఛాంపియన్ షిప్ కి అర్హత సాధించారని కెఎస్ ఆర్. అకాడమీ శిక్షకులు కే. శ్రీనివాసరావుతెలిపారు. ఈ సందర్భంగా కేఎస్ఆర్ అకాడమీలో జరిగిన అభినందన సభలో ఈదర వెంకట పూర్ణచంద్రరావు, వీరవల్లి మురళి, కుర్ర శ్రీను క్రీడాకారులను అభినందించారు.

## డి 3 శారద సొసైటీ వైద్య శిబిరం



తెనాలి జులై27(లక్ష్యం న్యూస్)డాక్టర్ డి శారద నడపబడుతున్న డి3 శారద సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రతినెల చివరి ఆదివారం నిర్వహించే వైద్య శిబిరం బుర్రిపాలెం రోడ్డులోని డాక్టర్ ఎస్ బిల్డింగ్ లో నిర్వహించారు ఈ వైద్య శిబిరంలో 250 మంది రోగులకు బిపి షుగర్ థైరాయిడ్ ఈసీజీ పరీక్షలు నిర్వహించి ఒక నెలకు సరిపడామందులను,బలానికి కాల్షియం, బి కాంప్లెక్స్ టాబ్లెట్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శారద రోగులకు తీసుకోవలసిన జాగ్రత్తలు ప్రత్యేకించి కాళ్లకు పుళ్ళు పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని లేనిపక్షంలో కాలు తీసేసే ప్రమాదం ఏర్పడుతుందని తెలిపారు.మన జీవనశైలిలో తీసుకోవలసిన మార్పులు ప్రత్యేకించి ఆహారం వ్యాయామం గురించి డాక్టర్ శారద వివరించారు. ఈ వైద్య శిబిరంలో 20 మంది వాలంటీర్లు తమ సేవలను అందించారు

### నేడు కలెక్టరేట్ పీజీఆర్ఎస్ కు రెవెన్యూ శాఖ మంత్రి కలెక్టర్ తో కలిసి ప్రజల నుంచి వినతులు స్వీకరించనున్న అనగాని సత్యప్రసాద్

విశాఖపట్నం, లక్ష్యం ప్రతినిధి జూలై 27 :- సోమవారం కలెక్టరేట్ మీటింగు హాలులో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పిజిఆర్ఎస్)కు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ రానున్నారు. జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తో కలిసి ప్రజల నుంచి వినతులు స్వీకరించనున్నారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ తరపున డి.ఆర్.ఓ. బి.హెచ్. భవానీ శంకర్ ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం వరకు మంత్రి ప్రజలకు అందుబాటులో ఉండి నేరుగా వినతులు స్వీకరిస్తారని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# సత్తెనపల్లిలో మిస్సైల్ మ్యాన్ కు ఘన నివాళులు....

సత్తెనపల్లి, జూలై 27(లక్ష్యం న్యూస్):వైసీపీ ఆధ్వర్యంలో... భారతరత్న,దివంగత మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా ముందుగా జిల్లా హెడ్ క్వార్టర్ నరసరావుపేట లో సత్తెనపల్లి నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు సత్తెనపల్లి నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.సత్తెనపల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి అనంతరం ర్యాలీగా వెళ్లి రైల్వే స్టేషన్ రోడ్డులో ఉన్న అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. పట్టణ అధ్యక్షులు సహారా మౌలాలి, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు నాగూర్ భాష, వైస్ చైర్మన్ కోటేశ్వరావు నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో
వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, పార్టీ అనుబంధ విభాగాల బాధ్యులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**స్వామీ వివేకానంద చైతన్య భారతి ఆధ్వర్యంలో...**

దివంగత భారత రాష్ట్రపతి, భారత క్షిపణి పితామహులు, భారతరత్న డా. ఏ పీ జే అబ్దుల్ కలామ్ వర్ధంతి సందర్భంగా స్వామి వివేకానంద చైతన్య భారతి ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్ రోడ్ లో కలాం విగ్రహం వద్ద జరిగిన కార్యక్రమమునకు ఉపాధ్యక్షులు పుట్టి సాంబశివరావు అధ్యక్షత వహించి, రాష్ట్రపతిగా ఉన్న సమయంలో పొఖరాన్ అణుపరీక్షల నిర్వహణ గురించి, నిరాడంబరమైన వారి జీవితములోని విశేషములను వివరించారు. విశ్రాంత ఉపాధ్యాయులు, సభ్యులు జే పీ ఎస్ శాస్త్రి వారి జీవితములోని స్ఫూర్తివంత సంఘటనలతో పాటు, శాస్త్ర, సాంకేతిక, అంతరిక్ష పరిజ్ఞానంలో నేటి మనదేశ ప్రగతికి వారు చేసిన కృషియే పునాది అని తెలిపారు. వికలాంగులకు తక్కువ బరువు కలిగిన పరికరాలతయారీలో, కలాం రాజు స్టెంట్ రూపకల్పనలో వారి




కృషిని వివరించారు. విలువలను జీవితాంతం ఆచరించి, స్వయం ప్రతిభతో పేపర్ బాయ్ నుండి గౌరవ భారత రాష్ట్రపతిగా ప్రస్తానం కొనసాగించిన దేశభక్తులని స్థానిక న్యాయవాది దివ్వెల శ్రీనివాసరావు తన సందేశంలో పేర్కొన్నారు. కోశాధికారి సత్యనారాయణ, సభ్యులు దేవరశెట్టి రవి మిస్సైల్ మ్యాన్ విగ్రహమునకు పూలమాలలు వేయగా, సంస్థ గౌరవ అధ్యక్షులు కాశీ విశ్వనాథ%శీ% వందన సమర్పణతో ముగిసిన, ఈ కార్యక్రమములో సంస్థ సభ్యులు వేదాద్రి, సుబ్బారెడ్డి, మురళి, అన్నం కృష్ణ, కటకం కృష్ణ, రామకోటేశ్వరరావు, అబ్బూరి సత్యనారాయణ, కిషోర్, రత్తయ్య, వెంకట నారాయణ, ఏడుకొండలు, మక్కెన కోటేశ్వరరావు, చాంద్, రాఘవ, హసన్ బుడే, నరసింహారావు, సైదారావు, వీరాంజనేయులు, , సాంబశివరావు , వల్లెం చెన్నకేశవ తదితరులు పాల్గొని పుష్పాంజలి ఘటించారు.

# క్షిపణి శాస్త్రవేత్త అబ్దుల్ కలాం 10 వ వర్ధంతి










తెనాలి జులై27(లక్ష్యం న్యూస్)కాలేషా మీరావలి (ఫ్రెండ్స్) గంగానమ్మ మిత్రమండలి గార్మి జెండా కమిటీ సమాఖ్య సంయుక్త ఆధ్వర్యంలో క్షిపణి శాస్త్రవేత్త భారతరత్న మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం 10 వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. విద్యార్థిని విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకర్రావు, మున్సిపల్ కమిషనర్ వల్లూరు లక్ష్మీపతిరావు, న్యాయవాది హరిదాసు గౌరీశంకర్, రెడ్ క్రాస్ సొసైటీ చైర్ పర్సన్ ముమ్మనేని భానుమతి, బాలస్వామి, నరేంద్ర స్వామి, అంబేద్కర్ ఆశయవాది అశోక్, కౌన్సిలర్ దుబాయ్ బాబు, గోల్డ్ వర్క్స్ కార్యదర్శి నాసర్, షేక్ ఎర్ర మస్తాన్, షేక్ బాజీ, చీమకుర్తి రామచంద్రరావు, హాకీ మురళి, పెండ్యాల లీల,కుర్రా శ్రీను, మునిపల్లె వంశీ, నాగరాజు, సీసీ కెమెరా శర్మ తదితరులు పాల్గొన్నారు.

**ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో**

స్థానిక బాలాజీ రావు పేట లోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వేదిక సేవా ట్రస్ట్ రాష్ట్ర కార్యాలయం నందు ఆదివారం మాజీ రాష్ట్రపతి మిస్సైల్ మాన్ భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం పదవ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగార్జున యూనివర్సిటీ అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్ డాక్టర్ కనపర్తి అబ్రహం లింకన్, మైనార్టీ నాయకులు సయ్యద్ ఖాకీ మస్తాన్, సయ్యద్ జాజు, షేక్ అమీర్ పఠాన్, సాదిక్ ఐక్యవేదిక వ్యవస్థాపకులు అక్కి దాసు కిరణ్ కుమార్, మైనార్టీ నాయకులు షేక్ దుబాయ్ బాబు,కుర్రా జస్వంత్ యాదవ్, నిట్ట బాలు,నల్ల గండ్ల రవిచంద్ర, ఉన్నవ్ సాల్మన్ జి నరేంద్ర, పెరికల అరుణ్, కనపర్తి శశి కుమార్ పాల్గొన్నారు

## సోమవారం జివిఎంసి లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం

## విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు.జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్



విశాఖపట్నం, లక్ష్యం ప్రతినిధి జులై 27: మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోను, అన్ని జోనల్ కార్యాలయాలలోనూ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక ( పి.జి.ఆర్ ఎస్) కార్యక్రమం" 2025 జులై 28వ తేదీ సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు నిర్వహించబడునని విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ పత్రికా ప్రకటన ద్వారా ఆదివారం తెలిపారు.కావున, నగరంలో పారిశుధ్యం, పట్టణ ప్రణాళిక విభాగం, నీటి సరఫరా, వీధి దీపాలు,హార్టికల్చర్, రెవిన్యూ, యు సి డి, ఇంజినీరింగ్ మొదలగు జీవీఎంసీ విభాగాలకు సంబంధించిన సమస్యలపై జులై 28వ తేదీ సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో నగర ప్రజలు అర్జీల ద్వారా సమస్యలను తెలియపరుచుకోవచ్చునని నగర ప్రజలకు విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ తెలియచేశారు.

## పేటలో వాహనాల తనిఖీ

## మైనర్ డ్రైవింగ్‌పై ప్రత్యేక దృష్టి



చిలకలూరిపేట జూలై 27( లక్ష్యం న్యూస్)::పట్టణంలో అర్బన్ సీఐ రమేష్ ఆదేశాల మేరకు వాహన తనిఖీలు ముమ్మరంగా జరుగుతున్నాయి. పట్టణంలోని నరసరావుపేట సెంటర్‌లో అర్బన్ ఎస్ఐ హజరత్తయ్య ఆధ్వర్యంలో ఈ తనిఖీలను నిర్వహిస్తున్నారు. అధికారుల ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఎస్ఐ హజరత్తయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ హజరత్తయ్య మాట్లాడుతూ, మైనర్లకు వాహనాలు నడపడానికి ఇవ్వడం చట్ట విరుద్ధమని స్పష్టం చేశారు. తల్లిదండ్రులు తమ మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని ఆయన సూచించారు. తనిఖీల్లో భాగంగా వాహనదారుల పత్రాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని, సరైన పత్రాలు లేని వారికి జరిమానాలు విధించడం జరిగిందని తెలిపారు. వీరితోపాటు పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## కనిష్క్, గాయత్రీ దేవి ల నూతన వస్త్ర బహూకరణ వేడుకలో పాల్గొన్న మర్రి రాజశేఖర్



చిలకలూరిపేట జూలై 27 (లక్ష్యం న్యూస్):నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు, తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ నేత, లావు శ్రీకృష్ణదేవరాయలు మేనల్లుడు,మేనకోడలు ( రాణి రుద్రమదేవి కుమారుడు, కుమార్తె )లకు విజ్ఞాన్ విశ్వవిద్యాలయం ప్రాంగణంలోని కాన్వకేషన్ హాల్ , వడ్లమూడి నందు నూతన వస్త్ర బహూకరణ వేడుక జరుగుచుండగా ఆ వేడుకలో శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్, సోమేపల్లి వెంకటసుబ్బయ్య, సోమేపల్లి వాసు, గొట్టిపాటి సాంబశివరావు పాల్గొని చిరంజీవులు కనిష్క్,గాయత్రి దేవి లను ఆశీర్వదించరు.ఈ కార్యక్రమంలో నాయుడు రమేష్ ,జాలాది సుబ్బారావు, కొంద్రగుంట రామకృష్ణ,గడిపూడిదశరథరామయ్య ,వేజర్ల కోటేశ్వరరావు,దొప్పలపూడి హరిబాబు తదితరులు ఉన్నారు.

## శ్రీ సత్తెమ్మ, అంకమ్మ తల్లులకు సారె...





మంగళగిరి జూలై 27(లక్ష్యం న్యూస్)యర్రబాలెం శ్రీ సత్తెమ్మ తల్లి, అంకమ్మ తల్లి దేవర గుడిలో శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని గ్రామ దానబోయిన వారి దేవర కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం అమ్మవార్లకు దానబోయిన వారి ఆడపడుచులు అమ్మవార్లకు సారె సమర్పించారు. ఈ సందర్భంగా మహిళలు గ్రామంలో పసుపు, కుంకుమ, సారె చేతబట్టుకొని బొల్లె ఆవులతో ఊరేగింపు నిర్వహించారు. వీర తాళ్ల ప్రదర్శనతో మేళతాళాలు, కనక తప్పెట్ల భక్తుల కోలాహలం మధ్య ఊరేగింపు ఘనంగా సాగింది. గ్రామంలో ఆయా కూడలి ప్రాంతాలలో మహిళ భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారి సారెకు నీరు వార పోశారు. అనంతరం ఆడపడుచుల సారె ఊరేగింపు ఆలయం వరకు చేరుకొని, మహిళలు అమ్మవారికి భక్తిశ్రద్ధలతో సారె సమర్పించి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దానబోయిన వారి దేవర కమిటీ ప్రతినిధులు, పెద్దలు, యూత్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పల్నాడు జిల్లా నరసరావుపేట శ్రీవాసవి ఆర్యవైశ్య అన్నదాన సత్రంలో ఫోరమ్ ఫర్ ఆర్.టీ.ఐ రౌండ్ టేబుల్ సమావేశం





నరసరావుపేట జులై 27 (లక్ష్యం న్యూస్)::పల్నాడు జిల్లా నరసరావుపేట శ్రీవాసవి ఆర్యవైశ్య అన్నదాన సత్రంలో ఫోరమ్ ఫర్ ఆర్.టీ.ఐ రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. దీనికి పల్నాడు జిల్లా అధ్యక్షుడు పొత్తూరి నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఫోరమ్ ఫర్ ఆర్.టీ.ఐ సలహాదారుడు బత్తుల మురళి, జాతీయ ఉపాధ్యక్షుడు ప్రసాద్ హాజరైయారు. పల్నాడు జిల్లా సంబంధిన వివిధ కమిటీలను ఏర్పాటు చేశారు. పల్నాడు జిల్లా అధ్యక్షునిగా నాగేశ్వరరావు, సెక్రటరీగా నరసింహరావు, సహాయ కార్యదర్శిగా బ్రహ్మానందం, సహాయ కోశాధికారిగా రాధ కృష్ణమూర్తిని నియమించారు. యువజన సంఘం అధ్యక్షునిగా చౌడేశ్వరావు, పల్నాడు జిల్లా మీడియా కన్వీనర్ గా నాగరాజు, నరసరావుపేట పట్టణ మీడియా కన్వీనర్ గా బాలు సాకి ని నియమించారు. ఈ కార్యక్రమంలో ఫోరమ్ ఫర్ ఆర్ టీ ఐ ప్రతినిధులు పాల్గొన్నారు.

# పి.ఎ.సి.ఎస్ కమిటీ చైర్మన్ ల ప్రమాణాస్వీకారం

## కార్యక్రమంలో పాల్గొన్న అనకాపల్లి ఎం.పీ, రాష్ట్ర హెూం మంత్రి









అనకాపల్లి జిల్లా,పాయకరావుపేట, లక్ష్యం ప్రతినిధి జులై 27 పాయకరావుపేట నియోజకవర్గం, నక్కపల్లి మండలం రాష్ట్ర హెూంమంత్రి క్యాంప్ కార్యాలయం వద్ద పాయకరావుపేట నియోజకవర్గం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల (పి.ఎ.సి.ఎస్) కమిటీ చైర్మన్ ల ప్రమాణాస్వీకారం కార్యక్రమంలోరాష్ట్ర హెూంశాఖ మంత్రివర్యులు వంగలపూడి అనిత రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ %ం% అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బత్తుల తాతయ్యబాబు, డీసీసిబీ చైర్మన్ కోన తాతారావు, డీసీఎంఎస్ చైర్మన్ కోట్ని బాలాజీ, జిల్లా కూటమి నాయకులు తో కలిసి రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సీ.ఎం రమేష్ పాల్గొన్నారు.ప్రమాణ స్వీకారానంతరం చైర్మన్ లను మంత్రి కలిసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఉత్తరాంధ్ర అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం.

## తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి :::ఆరేటి మహేష్ బాబు.

విశాఖపట్నం, లక్ష్యం ప్రతినిధి జులై 27::ఉత్తరాంధ్రకు సరైన గుర్తింపు తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుంది.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వెనుకబడిన ఉత్తరాంధ్రకు పెద్దపీట వేయడం జరిగింది.మన్యం ప్రాంతంలో మారుమూల ప్రాంతాలలో కూడా రోడ్ల నిర్మాణానికి నిధులు కేటాయించడం జరిగింది.ఉత్తరాంధ్రలో రాజకీయంగా నాయకులకు సరియైన గుర్తింపునిచ్చి సముచిత స్థానం కల్పించడం జరిగింది.గత వైసిపి ప్రభుత్వ బానిస సంకెళ్ల నుంచి స్వేచ్ఛ ప్రజా పాలనకు బాటలు వేయడం జరిగింది.విశాఖ కేంద్రంగా ఐ టి హబ్, మరెన్నో కొత్త పరిశ్రమలను ఆహ్వానించి ఉత్తరాంధ్ర యువతకు ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుంది.గత పాలకులు ఉత్తరాంధ్రను అభివృద్ధి కాకుండా, ఉత్తరాంధ్రలో ఉన్న వనరులను దోచుకొని ఉత్తరాంధ్రకు వైసిపి తీరని అన్యాయం చేసింది.ఉత్తరాంధ్రను తమ సొంత జాగీరుగా సాయి రెడ్డి, వైవి సుబ్బారెడ్డి వంటి సామంత రాజులను దిగుమతి చేసి ఉత్తరాంధ్ర



నాయకులకు వైసీపీ చిన్న చూపు చూసింది.కానీ కూటమి ప్రభుత్వంలో అశోక్ గజపతిరాజు గారిని గోవా గవర్నర్ గా, రామ్మోహన్ నాయుడు కేంద్ర మంత్రిగా, పల్లా శ్రీనివాస్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉత్తరాంధ్ర నాయకులకు సముచిత స్థానం కల్పించిన పార్టీ తెలుగుదేశం పార్టీ.గతంలో ఆంధ్ర యూనివర్సిటీ కి బానిసత్వం చేయడానికి పాద సేవకు వచ్చిన వైసిపి నాయకులు నేటి ప్రజా ప్రభుత్వంలో స్వేచ్ఛగా సమస్యలపై చర్చించేందుకు వస్తున్నారు.రానున్న కాలంలో ఉత్తరాంధ్రకు అన్ని విధాలుగా కూటమి ప్రభుత్వంలో న్యాయం జరుగుతుంది.ఉత్తరాంధ్ర పై వైసీపీ ది సవతి తల్లి ప్రేమ అయితే, కూటమి పార్టీలు కన్నతల్లిలా ఆదరిస్తున్నాయి.ఉత్తరాంధ్రలో గతంలో హుదూద్,తిత్లి వంటి తుఫానులతో అతలాకుతలమైతే చంద్రబాబు ఎంతో పట్టుదలతో ఒక రూపం తీసుకుని వచ్చారు.విశాఖ కేంద్రంగా రైల్వే జోన్, విశాఖ మెట్రో, కేంద్రీయ విద్యాసంస్థలు కోస్టల్ కారిడార్ వంటివి శరవేగంగా అభివృద్ధి చెందుతున్నాయి.ఉత్తరాంధ్ర అభివృద్ధిపై ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంది. చంద్రబాబు నాయకత్వంలో ఉత్తరాంధ్రను మరింత ముందుకు తీసుకుని వెళ్తాం.

# 'సీబీసీఎన్‌సీ'లో నకిలీ నియామకాలపై హైకోర్టు మొట్టికాయలు

### .కోట్లు దండుకున్న వారిపై చర్యలు చేపట్టాలి

### కోర్టునాశ్రయించిన సీబీసీఎన్‌సీ పునర్నిర్మాణ కమిటీ సభ్యుడు:: మాసా ఆగస్టిన్ మెషాక్

విశాఖపట్నం, లక్ష్యం ప్రతినిధి జులై 27 :: 'సీబీసీఎన్‌సీ'లో నకిలీ నియామకాలపై హైకోర్టు మొట్టికాయలు పెట్టింది. అడ్డగోలు నియామకాల విషయమై ఏపీ ప్రధాన న్యాయస్థానం సీరియస్ అయింది. చట్టబద్ధతలేని కమిటీ ఏర్పాటు చేసుకుని నియామకాలు జరపడం ఏంటని ప్రశ్నించింది. సీబీసీఎన్‌సీలో జరిగిన అక్రమాలపై సీబీసీఎన్‌సీ పునర్నిర్మాణ కమిటీ సభ్యుడు మాసా ఆగస్టిన్ మెషాక్ హైకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. దీంతో న్యాయస్థానం అక్రమ నియామకాల్ని వెంటనే నిలిపేయాలంటూ స్టే ఇచ్చిందని ఆగస్టిన్ మెషాక్ ఓ ప్రకటనలో తెలిపారు. ఉద్యోగ నియామకాలు చేపడతామని కోట్ల రూపాయల దండుకుని, నిరుద్యోగుల్ని మోసం చేసిన దాసరి యాకోబ్, రతన్ కుమార్‌తో పాటు వారి అనుచరులపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.

నిరుద్యోగులకు న్యాయం కోసమే

సీబీసీఎన్‌సీలో నకిలీ నియామకాలపై హైకోర్టు స్టే కొనసాగుతోందని, నిరుద్యోగులకు న్యాయం కోసమే తామీ పోరాటం చేస్తున్నామని మాసా ఆగస్టిన్ మెషాక్ స్పష్టం చేశారు. పునఃనవీకరణ లేకుండా 30ఏళ్లగా తామే అధికారులమంటూ యాకోబ్, రతన్ కుమార్ ఉద్యోగాల పేరిట నిరుద్యోగుల్ని మోసగించారని ఆరోపించారు. కాకినాడ జిల్లా రిజిస్ట్రార్ పేర్కొన్న ప్రకారం 1994నుంచి సీబీఎన్‌సీ పునఃనవీకరణ జరగలేదని, ఎన్నికలు నిర్వహణకు, ప్రకటన జారీ చేసినా నిర్వహించకుండా, వివిధ కోర్టుల్లో కౌంటర్లు కూడా దాఖలు చేశారని విమర్శించారు. వర్గ విబేధాల్ని సృష్టించి, తామే అధికారులమని ప్రకటించుకుంటూ తప్పుడు మార్గంలో పదవులు పొందడానికి పోటీ పడుతూ నిబంధనలు ఉల్లంఘించారని విమర్శించారు. దాసరి యాకోబ్ తనకు తానే ట్రస్ట్ చైర్మన్, విద్యా కన్వీనర్‌గా ప్రకటించుకుని కేసులు వేశారని, సీబీసీఎన్‌సీని చట్ట వ్యతిరేకంగా నియంత్రించడానికి ప్రయత్నించారని ఆరోపించారు. డబ్ల్యూపీ 29736/2024 ప్రకారం ఈ కేసులో హైకోర్టు సూచనలిచ్చిందన్నారు. బైలా ప్రకారం ఎడ్యుకేషన్ కమిటీ అనే సంస్థ లేదని, అది కల్పితమైనదని, బోర్డు ఆఫ్ ఎడ్యుకేషన్ మాత్రమే చట్టబద్ధమైందని తెలిపారు. బోర్డ్ అఫ్ ఎడ్యుకేషన్ ప్రకారం దాసరి యాకోబ్ విద్యా కన్వీనర్‌గా అనర్హుడుని, ఇప్పటికే ఆయన సస్పెండయ్యారన్నారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్‌తో పాటు డీఈవో, విద్యాశాఖ కమిషనర్ దృష్టికి తీసుకు వెళ్లామన్నారు. యాకోబ్ చేపట్టిన చట్టవ్యతిరేక నియామకాల్ని రద్దు చేయాలన్నారు. హైకోర్టు తీర్పు వచ్చిన తరువాత కూడా కాకినాడ సిమ్సన్ మెమోరియల్ అప్ స్కూల్, రామచంద్రాపురం శ్రీ రాజా కాక్ షట్ ఎయిడెడ్ ప్రైమరీ స్కూల్‌లో ఇద్దరు నకిలీ కరెస్పాండెంట్లను నియమించారని ఆరోపించారు.

అందరికీ కాపీలు పంపించాం

పాఠశాల విద్యా కమిషనర్‌తో పాటు డీఈవో, కలెక్టర్, ఎంఈవోకు కోర్టు ఉత్తర్వుల్ని అందజేశామని, నకిలీ నియామకాల్ని రద్దు చేయాలంటూ విజ్ఞప్తి చేశామని మెషాక్ తెలిపారు. నిరుద్యోగ యువతకు న్యాయం చేసేందుకు చేపట్టిన కృషిలో ఈ విజయం తమకు దక్కిందన్నారు.

# వాకర్స్ ఆధ్వర్యంలో నూతన చైర్మన్ లకు సన్మానం




చీరాల జులై 27 ( లక్ష్యం న్యూస్ ) ఎన్ ఆర్ అండ్ పి యం హైస్కూల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన చైర్మన్ లను సన్మానించారు. ఆదివారం స్థానిక మునిసిపల్ ఓపెన్ ఎయిర్ థియేటర్ లో మునిసిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు, వైస్ చైర్మన్ పొత్తూరి సుబ్బయ్య లను మరియు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కౌతవరపు జనార్ధనరావు, వైస్ చైర్మన్ శీరాం రమేష్ లను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా

మునిసిపల్ చైర్మన్ మించాల మాట్లాడుతూ పురపాలక సంఘ పరిధిలోని వార్డులలో ప్రతి రోజు పర్యటిస్తూ పారిశుధ్యం, మురుగు నీటి కాలువలు పారుదల సమస్యల గురించి తెలుసుకుంటున్నట్లు తెలిపారు. అంతేగాక స్వచ్ఛ చీరాలకై పట్టణంలో శాసనసభ్యులు మద్దులూరి మాల కొండయ్య సహకారంతో కాలువల పునర్మినానం, పారిశుధ్య నిర్వహణ లాంటి సమస్యలపై చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.

వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జనార్దన్ మాట్లాడుతూ తనకు చైర్మన్ అవకాశం కల్పించిన పార్టీ కోసం ఎల్ల వేళలా కృషి చేస్తూ,నా కిచ్చిన పదవి ద్వారా రైతుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా సన్మానం చేసిన వాకింగ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

కార్యక్రమంలో పోలుదాసు రామకృష్ణ, చారగుళ్ళ గురుప్రసాద్,నారాయణమూర్తి,సుభాషిణి, హెడ్ మాస్టర్ సాల్మన్, వలివేటి మురళీకృష్ణ, డి.వి.సురేష్,డా.బాబూరావు, తిరుపతిరావు,చింతా రమేష్,గుర్రం బదరీనాథ్, గుద్దంటి రమేష్ బాబు, చెక్కా నారాయణ, దరియ సాహెబ్, దేవకి సుబ్బారావు, నరసింహారావు, శివాంజనేయప్రసాద్, వాకింగ్ సభ్యులు పాల్గొన్నారు.

# పలు శుభకార్యాలకు హాజరై చిన్నారులను ఆశీర్వదించిన ప్రత్తిపాటి





చిలకలూరిపేట జులై 27 (లక్ష్యం న్యూస్)::వడ్లమూడి గ్రామంలోని, విజ్ఞాన్ యూనివర్సిటీ నందు జరుగుచున్న నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీ కృష్ణదేవరాయలు, సోదరి రాణి రుద్రమదేవి కుమారుడు కనిష్క్, కుమార్తె గాయత్రీ దేవి ల నూతన వస్త్ర బహుకరణ వేడుకకు మాజీ మంత్రి,శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావుహాజరై, ఆ చిన్నారులను ఆశీర్వదించరు.

ఈ వేడుకలో తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ కరీముల్లా, నెల్లూరి సదాశివరావు, జవ్వాజి మదన్, బండారుపల్లి సత్యం, కామినేని సాయిబాబా, మద్దూరి వీరారెడ్డి, కందుల రమణ, గట్టినేని రమేష్, మద్దూరి శ్రీనివాసరెడ్డితదితరులు పాల్గొన్నారు. నాదెండ్ల గ్రామంలోని శ్రీ పార్వతి పరమేశ్వర కళ్యాణ మండపం నందుపాటిబండ్ల అశోక్ కుమారుల నూతన వస్త్ర బహుకరణ వేడుకకు మాజీమంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావుహాజరై, ఆ చిన్నారులను ఆశీర్వదించరు.

ఈ వేడుకలో తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ కరీముల్లా గారు, నెల్లూరి సదాశివరావు, గుర్రం నాగపూర్ణ చంద్ర రావు, జవ్వాజి మదన్, బండారుపల్లి సత్య%శీ%, కామినేని సాయిబాబా, కందుల రమణ, గట్టినేని రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# కారంపూడి వైసీపీ మండల అనుబంధ విభాగ అధ్యక్షులుగా పలువురు నియామకం



(లక్ష్యం ప్రతినిధి కారంపూడి)కారంపూడి వైసీపీ మండల అనుబంధ విభాగ అధ్యక్షులను పల్నాడు జిల్లా అధ్యక్షులు, మాచర్ల మాజీ శాసనసభ్యులు పిన్నెల్లి. రామకృష్ణరెడ్డి ఆదేశాలు మేరకు వైసీపీ కారంపూడి మండలం అధ్యక్షులు కొంగర సుబ్రహ్మణ్యం ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు. యువజన విభాగం, చిలుకూరి చంద్రశేఖర్ రెడ్డి,మహిళా విభాగం. మేకపోతుల వెంకటరమణ, రైతు విభాగం యర్రంరెడ్డి వీరారెడ్డి, బి.సి. విభాగం వేముల లింగయ్య, యస్.సి. విభాగం దారివేముల కిరణ్ కుమార్,యస్.టి. విభాగం ముడావత్ గోపి నాయక్, మైనారిటీ విభాగం షేక్ జానీ బాషా, క్రిస్టియన్ మైనారిటి విభాగం,మిద్దెపోగు విజయ్ కుమార్, విద్యార్థి విభాగంవెచ్చా నవీన్, పంచాయత్ రాజ్ విభాగం బొమ్మిరెడ్డి నర్సిరెడ్డి, ఆర్.టి.ఐ విభాగం కోటా నాగభూషణం, వాలంటీర్స్ విభాగం గుండెబోయిన శివ ప్రసన్న కుమార్, గ్రీవెన్స్ విభాగం బచ్చు గురుసైదా రావు, వాణిజ్య విభాగం అమరలింగ నాగేశ్వరరావు, చేనేత విభాగంనందం పెద వెంకటేశ్వర్లు, కార్మిక విభాగం ఓరుగంటి వెంకటరామిరెడ్డి, టీచర్స్ విభాగం సిమాని వెంకటేశ్వర్లు,అంగన్వాడి విభాగం బంకా నిర్మలమ్మ, లీగల్ విభాగంసంకా వెంకట లక్కడ, సాంస్కృతిక విభాగం కొండా సుబ్బమ్మ, సోషల్ మీడియా విభాగం కల్లి విష్ణువర్ధన్ రెడ్డి, ఐ.టి. విభాగం బంకా ఎజ్రా, దివ్యాంగుల విభాగం కోరిన్ని బసనయ్య, డాక్టర్ల విభాగం కొమ్మిరెడ్డి హర్షారెడ్డి, ఇంటెలెక్చువల్ విభాగం బొగ్గారపు నాగరాజు, ఎంప్లాయిస్ %ం% పెన్షనర్స్ విభాగం మర్రి శేషయ్య, బూత్ కమిటీల విభాగం కోటా శివారెడ్డి, ప్రచార విభాగంకాటా శ్రీనివాసరావు అధ్యక్షులు మండల పార్టీ కమిటీని నియమించరు.వైఎస్ఆర్సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కొమ్మిరెడ్డి. ఎర్రగురువారెడ్డి, పల్నాడు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కొమ్ము చంద్రశేఖర్, జడ్పిటిసి షేక్ షఫీ, పట్టణ అధ్యక్షులు బొమ్మిన ఆల్లయ్య కారంపూడి మండల వైసీపీ నాయకులు ఈ సందర్భంగా వారికి ధన్యవాదములు తెలిపారు.

# జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర, ఉత్తరాంధ్ర జిల్లాల కమిటీ వారికి నియామక పత్రాలు అందజేసిన రాష్ట్ర అధ్యక్షులు: వనమాల శ్రీనివాస రావు



విశాఖపట్నం, అక్కయ్యపాలెం లక్ష్యం ప్రతినిధి జులై 27 ::జాతీయ బిసి సంక్షేమ సంఘం అక్కయ్యపాలెం లో ఉత్తరాంధ్ర జోన్ ఇంచార్జ్ దాడి అన్నపూర్ణ వారి అధ్యక్షతనా వారి నివాసం లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు వనమాల శ్రీనివాస రావు, రేవు శ్రీనివాస్ రావు. రాష్ట్ర ప్రచార కమిటీ అధ్యక్షులు విచ్చేసారు. ఈ కార్యక్రమంన్ని ఉద్దేసించి మీడియా తో మాట్లాడుతూ... ఈరోజు జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర, ఉత్తరాంధ్ర జిల్లాల కమిటీ వారికి నియామక పత్రాలు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమం లో జాతీయ వర్కంగ్ ప్రెసిడెంట్. పల్లి శ్రీనివాసులు నాయుడు. స్టేట్ వైస్ ప్రెసిడెంట్ పోతిన పైడి రాజు, కిలపర్తి సత్యనారాయణ నేషనల్ సెక్రెటరీ,స్టేట్ వైస్ ప్రెసిడెంట్లు గా తన్నీరు ఉమా మహేశ్వరావు,సనపల రామకృష్ణ , బగాది శ్యామల స్టేట్ సెక్రటరీ, ఉత్తరాంధ్ర జోన్ మీడియా కో ఆర్డినేటర్ కొత్తల అరుణ్ ప్రసాద్,పోతిన ప్రసాద్ విశాఖ జిల్లా జనరల్ సెక్రెటరీ మరి కొందరు పాల్గొన్నారు.

## జిల్లా కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం కార్యాలయం ప్రారంభం...





మంగళగిరి జూలై 27(లక్ష్యం న్యూస్)మంగళగిరి బైపాస్ లోని ఎన్ఎస్ఆర్ ప్లాజాలో నూతనంగా గుంటూరు జిల్లా కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం కార్యాలయంను ప్రారంభించారు. ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం అధ్యక్షులు కూడారి తిరుపాల్ హాజరై కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం తిరుపాల్ మాట్లాడారు. సమాజంలో వినియోగదారుడు పడే ఇబ్బందులు, సమస్యలను తీర్చి, వారి హక్కులపై ఫోరం రాష్ట్ర వ్యాప్తంగా వినియోగదారులకు అవగాహన కల్పిస్తూ పనిచేస్తుందన్నారు. రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో వినియోగదారునికి జరిగిన నష్టంపై కేసు నమోదు చేయించి వినియోగదారునికి మేలు చేయడం జరిగిందన్నారు. వినియోగదారులు మంగళగిరిలో నూతనంగా ప్రారంభించిన జిల్లా కార్యాలయానికి వచ్చి తమకు జరిగిన నష్టం పై ఫిర్యాదు చేసిన ఎడల, ఫోరం ప్రతినిధులు వెంటనే స్పందించి కన్స్యూమర్ కోర్టుకు తీసుకెళ్లి సమస్య పరిష్కారంకు ద్రోహదపడతారన్నారు. ఈ కార్యక్రమంలో ఫోరం జిల్లా అధ్యక్షులు బొమ్ము జస్వంత్ రెడ్డి, జిల్లా యూత్ విభాగం అధ్యక్షులు టి రవికుమార్, ఫోరం జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు ప్రియా రెడ్డి, యూత్ జిల్లా ఇన్చార్జ్ షేక్ రిజ్వాన్, యూత్ వింగ్ ప్రతినిధి రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో వినియోగదారునికి జరిగిన నష్టంపై కేసు నమోదు చేయించి వినియోగదారునికి మేలు చేయడం జరిగిందన్నారు. వినియోగదారులు మంగళగిరిలో నూతనంగా ప్రారంభించిన జిల్లా కార్యాలయానికి వచ్చి తమకు జరిగిన నష్టం పై ఫిర్యాదు చేసిన ఎడల, ఫోరం ప్రతినిధులు వెంటనే స్పందించి కన్స్యూమర్ కోర్టుకు తీసుకెళ్లి సమస్య పరిష్కారంకు ద్రోహదపడతారన్నారు. ఈ కార్యక్రమంలో ఫోరం జిల్లా అధ్యక్షులు బొమ్ము జస్వంత్ రెడ్డి, జిల్లా యూత్ విభాగం అధ్యక్షులు టి రవికుమార్, ఫోరం జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు ప్రియా రెడ్డి, యూత్ జిల్లా ఇన్చార్జ్ షేక్ రిజ్వాన్, యూత్ వింగ్ ప్రతినిధి రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రఫీసాబ్ మ్యూజికల్ నైట్



తెనాలి జులై27(లక్ష్యం న్యూస్)మహమ్మద్ రఫీ వర్ధంతి సందర్భంగా సంకీర్తన సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కె. పురుషోత్తమరావు మహమ్మద్ రఫీ మ్యూజితల్ నైట్ ఆదివారం సాయంత్రం రామకృష్ణ కవి కళాక్షేత్రంలో రఫిసాబ్ అభిమానులతో వైభవంగాజరిగింది. మహమ్మద్ రఫీ పాడిన గీతాలను హైదరాబాద్ నుండి షానవాజ్, పొన్నూరునుండి అలిఖాన్, తెనాలికి చెందిన షేక సైదా,డాక్టర్ పురుషోత్తమరావు ఆలపించి శ్రోతలను ఆనందింపజేశారు. రఫిసాబ్ 60వ దశకంలో పాడిన పాటలనుండి 1980 వరకు పాడిన కొన్ని హిట్ గీతాలను ఆలపించారు. రూపవ్యాఖ్యానం ప్రశంసనీయం. సంకీర్తన కార్యదర్శికె. రాజేశ్వరరావు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. గాయనీమణులు శివతాల, మల్లిక గాత్ర సహకారాన్ని అందించారు.

## ఆస్పత్రి వైపు కన్నెత్తైనా చూడొద్దనుకుంటే.. ఈ అలవాట్లను తప్పక పాటించాల్సిందే..

ఎప్పుడూ ఆసుపత్రికి వెళ్లాల్సిన అవసరం రాకూడదని అందరూ కోరుకుంటారు. కానీ కొన్ని అలవాట్ల కారణంగా, పదే పదే అనారోగ్యానికి గురవుతూనే ఉంటాము. అయితే ఆరోగ్యకరమైన జీవనశైలి అలవాట్లను అనుసరించడం ద్వారా హెల్తీ లైఫ్‌ను లీడ్ చేయవచ్చు. ఆ అలవాట్లు ఏమిటో చూద్దాం..

రోజుకు ఒక ఆపిల్ తినడం వల్ల ఆస్పత్రికి దూరంగా ఉండొచ్చని అంటారు. సేమ్ మీ లైఫ్ స్టైల్లో కొన్ని ఆరోగ్యకరమైన మార్పులు చేసుకోవడం ద్వారా మీరు ఆసుపత్రికి వెళ్లకుండా ఉండవచ్చు. రోగనిరోధక శక్తి బలహీనంగా ఉండడం, అనారోగ్యకరమైన ఆహారం, చెడు జీవనశైలి వల్ల చాలా మంది పదే పదే అనారోగ్యానికి గురవుతారు. దీంతో ఉన్న డబ్బంతా ఆసుపత్రి పాలవుతుంది. అయితే మీ రోజువారీ జీవనశైలిలో కొన్ని ఆరోగ్యకరమైన అలవాట్లను చేర్చుకోవడం ద్వారా అనారోగ్యానికి గురికాకుండా ఉండొచ్చు. ఆ అలవాట్లు ఏమిటో చూద్దాం.

ఆరోగ్యకరమైన జీవితం కోసం అనుసరించాల్సిన అలవాట్లు:

నిద్ర :

ఆరోగ్యంగా ఉండటానికి అనుసరించాల్సిన మొదటి చిట్కా మంచి నిద్ర. ప్రతి రాత్రి త్వరగా పడుకోండి, ఉదయం త్వరగా మేల్కొవాలి. మంచి నాణ్యమైన నిద్ర పోవాలి. ఎందుకంటే సరిగ్గా నిద్రపోకపోతే, మీ రోగనిరోధక శక్తి కూడా బలహీనపడుతుంది. దీని కారణంగా మీరు పదే పదే అనారోగ్యానికి గురవుతారు.

వేడి నీరు :

మీరు ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో ఒక గ్లాసు గోరువెచ్చని నీరు త్రాగడం అలవాటు చేసుకోండి. ఎందుకంటే వెచ్చని నీరు తాగడం జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఇది శరీరం నుండి విషాన్ని తొలగించడానికి సహాయపడుతుంది. ఈ విధానం మిమ్మల్ని ఆరోగ్యంగా ఉంచుతుంది.

ధ్యానం :

ప్రతిరోజూ పది నిమిషాలు ధ్యానం చేయండి. ఇలా చేయడం ద్వారా, మీ ఒత్తిడి హార్మోన్లు నియంత్రణలో ఉంటాయి. మీ రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. ఈ విధానం మీ ఒత్తిడిని తగ్గించడమే కాకుండా శరీర రోగనిరోధక శక్తిని కూడా పెంచుతుంది.

వాకింగ్ :

భోజనం తర్వాత కనీసం పది నిమిషాలు నడవడం అలవాటు చేసుకోండి. ఇలా నడవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయి పెరగకుండా నిరోధించవచ్చు. చక్కెర స్థాయి నియంత్రణలో ఉంటే, మీరు మధుమేహానికి దూరంగా ఉండవచ్చు. అదనం వాకింగ్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.

వ్యాయామం :

మీరు ప్రతిరోజూ కనీసం 30 నిమిషాలు వ్యాయామం చేయాలి.

# ఉత్తరాంధ్రని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తుంది మా కూటమి ప్రభుత్వం

### ఉత్తరాంధ్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ల :వేగి పరమేశ్వరరావు



పెందుర్తి, లక్ష్యం ప్రతినిధి జులై 27: పెందుర్తి నియోజవర్గం లో వేగిపరమేశ్వరరావు నివాసంలో ఉత్తరాంధ్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ల సమావేశం ఈ సమావేశంలోఉత్తరాంధ్రను అన్ని విధాల గా అభివృద్ధి చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అన్నా ఉత్తరాంధ్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్లు వేగి పరమేశ్వరరావు,.ముఖ్యమంత్రి చంద్రబాబు బాబు నాయుడికి గవర కార్పొరేషన్ డైరెక్టర్ లుగా నియమించడం కృతజ్ఞతలు తెలుపుతున్నాం..మా సీనియర్ నాయకుడు, మాజీ కేంద్ర మంత్రి అశోక్ గజపతి రాజుని గవర్నర్ గా నియమించడం ఎంతో ఆనందదాయకం..ఎడాది పాలనలో కూటమి ప్రభుత్వం ఎన్నో ప్రాజెక్ట్ లను తీసుకువొచింది..కూటమి ప్రభుత్వంలో మోడీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నాయకత్వంలో పనిచేయడం మా పూర్వజన్మ సుకృతం..ఉత్తరంధ్రలో పలువురుకు ఉన్నత పదవులు ఇచ్చారు.. గవర కార్పొరేషన్ డైరెక్టర్లు..సూపర్ సిక్స్ పథకాలు లో ఇప్పటికే నాలుగు అమలుచేశారు..అందుకు రాష్ట్ర ప్రజల తరుపున కూటమి నాయకుల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నాం..

# వర్షాకాలంలో ఉదయాన్నే గ్లాసుడు వేడి నీళ్లు తాగారంటే..?





వర్షాకాలం చాలా ఆహ్లాదకరంగా ఉంటుంది. చల్లని గాలి, మేఘాలు, వర్షం అన్నీ మనసుకు ప్రశాంతతను కలిగిస్తాయి. అయితే ఈ కాలంలో ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం కూడా చాలా ముఖ్యం. చిన్న విషయాలను కూడా విస్మరించకూడదు. ఆహారం, నీరు సహా అన్నీ సరిగ్గా తీసుకోవాలి. వేసవిలో మనం చల్లటి నీరు తాగినట్లే, వర్షాకాలంలో గోరువెచ్చని నీరు తాగాలి. కానీ చల్లని వాతావరణంలో దాహం పెద్దగా వేయదు. దీంతో చాలా మంది ఈ కాలంలో నీళ్లు తీసుకోవడం తగ్గిస్తారు. కొంతమంది వేడి నీళ్లు తాగడానికి ఇష్టపడరు. కానీ వర్షాకాలంలో గోరువెచ్చని లేదా వేడి నీరు తాగడం చాలా ముఖ్యం అని నిపుణులు చెబుతున్నారు. ఉదయం నిద్రలేచిన వెంటనే గోరువెచ్చని నీరు తాగడం ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటుందని నిపుణులు అంటున్నారు. కాబట్టి వర్షాకాలంలో వేడి నీరు ఎందుకు తాగాలి? వేడి నీరు జీర్ణక్రియ, జీవక్రియలో ఎలా సహాయపడుతుంది? ఉదయాన్నే గోరువెచ్చని నీరు తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటి? వంటి విషయాలు ఇక్కడ తెలుసుకుందాం..

వర్షాకాలంలో వాతావరణంలో అధిక తేమ కారణంగా బ్యాక్టీరియా, వైరస్‌లు, శిలీంధ్రాలు వేగంగా పెరగడం ప్రారంభిస్తాయి. ఈ కారణంగానే ఈ సమయంలో ఇన్ఫెక్షన్ల ప్రమాదం పెరుగుతుంది. అంతేకాదు జలుబు, దగ్గు, గొంతు నొప్పి, కడుపు నొప్పి, విరేచనాలు, వైరల్ వ్యాధులు త్వరగా వ్యాపిస్తాయి. అటువంటి పరిస్థితిలో ఈ కాలంలో వేడి నీటిని తాగే అలవాటును పెంచుకుంటే అనేక వ్యాధులను నివారించవచ్చు.

జీర్ణశక్తి పెరుగుతుంది

ఢిల్లీలోని ఎయిమ్స్‌లోని గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ అనన్య గుప్తా ప్రకారం.. వర్షాకాలంలో వేడి నీరు తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడటమే కాకుండా రోగనిరోధక శక్తి కూడా బలపడుతుంది. వేడి నీరు తాగడం వల్ల శరీరంలో పేరుకుపోయిన విషాన్ని బయటకు పంపడంలో సహాయపడుతుంది. ఇది కడుపును శుభ్రపరుస్తుంది. గ్యాస్, అసిడిటీ వంటి సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. వర్షాకాలంలో కడుపు సంబంధిత సమస్యలతో బాధపడేవారికి, వేడి నీరు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది.

గోరువెచ్చని నీరు తాగడం వల్ల గొంతు, ఛాతీలో పేరుకుపోయిన శ్లేష్మం తొలగించబడుతుంది. అంతేకాదు, ఇది శ్వాసను కూడా సులభతరం చేస్తుంది. వర్షాకాలంలో జలుబు, దగ్గు సర్వసాధారణం. కాబట్టి గోరువెచ్చని నీరు తాగడం చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది గొంతును ఆరోగ్యంగా ఉంచుతుంది. ఇన్ఫెక్షన్లు మరింత తీవ్రం కాకుండా నిరోధిస్తుంది. గోరువెచ్చని నీరు చర్మానికి కూడా మంచిది. శరీరం లోపలి నుండి శుభ్రంగా ఉన్నప్పుడు, ముఖం మెరుపు కూడా మెరుగుపడుతుంది.

శరీర నిర్విషీకరణ

చాలా మంది ఉదయం నిద్ర లేవగానే నిమ్మరసం, తేనె కలిపిన గోరువెచ్చని నీటిని తాగుతారు. ఇది బరువు తగ్గడానికి సహాయపడటమే కాకుండా శరీరానికి శక్తిని ఇస్తుంది. వర్షాకాలంలో కూడా ఈ పద్ధతిని కొనసాగించవచ్చు. ముఖ్యంగా బయటి ఆహారం ఎక్కువగా తిన్నప్పుడు గోరువెచ్చని నీరు తాగడం వల్ల ఉపశమనం లభిస్తుంది. కానీ అధికంగా వేడిగా ఉండే నీటిని తాగకూడదు. ఎందుకంటే ఇది గొంతు, కడుపు లైనింగ్‌ను దెబ్బతీస్తుంది. అందువల్ల ఎల్లప్పుడూ గోరువెచ్చని నీరు తాగాలి. రోజుకు కనీసం 2 నుంచి 3 సార్లు గోరువెచ్చని నీరు తాగడం మంచిది.

# వైద్యమిత్రాల బదిలీల్లో రెసిడెన్స్ అడ్రస్ ప్రాధాన్యత తీసుకొని క్యాడరు ఇచ్చిశాలరీ పెంచి బదిలీలు చేపట్టాలి



**వినుకొండ లక్ష్యం న్యూస్ జులై 26:** డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ వైద్యమిత్రాల బదిలీలను చేపడతామని రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న రెండు వేల మంది వైద్య మిత్రాల డేటాను డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవసీఈఓ ఆదేశాల మేరకు టీం లీడర్స్, మరియు ఆయా జిల్లాల కోఆర్డినేటర్ల నుండి తీసుకోవడం జరిగినది తీసుకునేటప్పుడు వైద్య మిత్రాలు ఇప్పుడు పనిచేస్తున్న హాస్పటల్ నుండి 20 కిలోమీటర్ల పరిధిలో ఉన్న హాస్పిటల్ కి బదిలీలు చేర్పడతామని డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ సీఈఓ ఆ జిల్లాల కోఆర్డినేటర్లకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది గతంలో ప్రైమరీ హెల్త్ సెంటర్ నందు వైద్య మిత్రాలు పనిచేయడం జరిగింది గత ప్రభుత్వం 2022లో ప్రైమరీ హెల్త్ సెంటర్ లో పనిచేస్తున్న వైద్య మిత్రులందరిని కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్ కు మరియు నెట్వర్క్ హాస్పిటల్కు మార్చడం జరిగినది దీనివల్ల కొంతమంది మిత్రలకు 40 కిలోమీటర్లు 60 కిలోమీటర్ల పరిధిలో పనిచేస్తున్నారు,మాకు ఎటువంటి టి ఏ డి ఏ లు లేవు మాకు ఇచ్చే వేతనం 13 వేల రూపాయలు రోజు వెళ్లి రావడానికి 100 రూపాయలు ఛార్జి అవుతున్నది దీనివల్ల మిగతా డబ్బులతో కుటుంబ జీవన సాగించటం చాలా కష్టంగా ఉన్నది రాష్ట్ర అధ్యక్షుడు మాచర్ల బుజ్జి ఆవేదన వ్యక్తం చేశారు మా శాలరీ సమాన పనికి సమాన వేతనం కేడర్ ఇచ్చి మాకు బదిలీలు చేపట్టాలని వారు ప్రభుత్వాన్ని కోరారు ఇప్పుడు వచ్చిన కూటమి ప్రభుత్వం మేనిఫెస్టోలో చెప్పిన విధంగా 25 వేల లోపు ఔట్సోర్సింగ్ ఉద్యోగులు అందరికీ సంక్షేమ పథకాలు వర్తింప చేస్తామని చెప్పి ఉన్నారు కానీ అమలు పరచడం లేదు జీతాల ఫైలు హెల్త్ ప్రిన్సిపల్ సెక్రెటరీ పేసి లో ఉన్నది ఫైల్ లో ఎటువంటి కదలిక లేదు ట్రస్ట్ అధికారులు ఫైలు హెల్త్ ప్రిన్సిపల్ సెక్రెటరీ పంపించాము అని చెప్పి అన్నారు ఇంతవరకు ఫైల్ లో కదలిక లేదు ఇప్పుడు బదిలీలు చేపడతామని చెప్తున్నారు మా మా నివాస ప్రాంతాల నుండి బదిలీలు చేయమని ఆంధ్రప్రదేశ్ వైద్య మిత్ర దళిత గిరిజన కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమైక్య యూనియన్ తరపున అడుగుతున్నాము ఎందుకంటే మాకు ఉద్యోగాలు ఇచ్చేటప్పుడు మా రెసిడెన్సి అడ్రస్ ను ఆధారంగా చేసుకుని ఉద్యోగాలు ఇవ్వటం జరిగినది ఇప్పుడు చాలా దూర ప్రాంతాలకు బదిలీ అయినాము 18 సంవత్సరాల సీనియర్టిని గుర్తించి డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు అధికారులు ఇప్పుడైనా మాకు దగ్గర ప్రాంతాల్లో బదిలీ చేసి జీతాల ఫైలు త్వరగా అయ్యే విధంగా ఒక అధికారి నియమించి మాకు న్యాయం చేయవలసిందిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని మరియు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ ని ఆంధ్రప్రదేశ్ దళిత గిరిజన వైద్య మిత్ర కాంట్రాక్టు మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమైక్య రాష్ట్ర అధ్యక్షుడు మాచర్ల బుజ్జి ప్రభుత్వాన్ని ఒక ప్రకటనలో కోరారు త్వరలో మా అందరికీ న్యాయం చేకూరుస్తారని అన్ని సంక్షేమ పథకాలు వర్తించే విధంగా జీవో ఇస్తారని వైద్య మిత్రుల జీతాలు పెంచి బదిలీలు చేపడతారని వారు ప్రభుత్వాన్ని కోరారు

# పేదరిక నిర్మూలనకు పీ-4 వారధి

**- అత్యంత వెనుకబడిన ప్రాంతం గుంటూరు తూర్పు నియోజకవర్గం**

**- మార్గదర్శకులుగా మారి సేవకు సహకారం అందించండి - వైద్యులతో సమావేశమైన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్**



**గుంటూరు లక్ష్యం న్యూస్ జూలై 26 :** బంగారు కుటుంబాలకు సమాజంలో సరైన గౌరవం అందించే దిశగా అడుగులు వేస్తున్నామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. శనివారం స్థానిక శాసనసభ్యుల వారి కార్యాలయంలో డిఎంహెచ్ఓ, ఇతర వైద్యులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ గుంటూరు జిల్లాలో ఏడు నియోజకవర్గాల్లో 75 వేల బంగారు కుటుంబాలను గుర్తిస్తే అందులో 25 వేలు గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఉన్నాయని తెలిపారు. గుంటూరు తూర్పు నియోజకవర్గం వెనకబడిన ప్రాంతమని, పీ-బి4 కార్యక్రమం ద్వారా ఆర్థిక ప్రగతి సాధిస్తామని వెల్లడించారు. దీనికి వైద్యులు పూర్తి సహకారం అందించాలని, మార్గదర్శకులుగా మారి బంగారు కుటుంబాలకు వెన్నుదన్నుగా నిలవాలనిచ పిలుపునిచ్చారు. ఇలాంటి గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన సీఎం చంద్రబాబు నాయుడు కు ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం విజయవంతం ద్వారా సమాజంలో ఆర్థిక అసమానతలు తొలగించవచ్చని, పేదరికాన్ని నిర్మూలించవచ్చని పేర్కొన్నారు.

**అందరి సహకారం అవసరం**

బంగారు కుటుంబాల జీవన ప్రమాణాలు పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ పిలుపునిచ్చారు శనివారం మేయర్ కోవెలమూడి నాని కమిషనర్ పులి శ్రీనివాసులతో కలిసి గుంటూరు మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిల్ హాల్ లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. నగరంలో పేదరిక నిర్మూలనకు పి-ఫోర్ కార్యక్రమం ఒక వారదిగా మారుతు ందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యే ప్రతి ఒక్కరినీ ఆహ్వానిస్తున్నామని తెలిపారు. అన్ని వర్గాల వారితో ప్రత్యేక సమావే శాలు నిర్వహించి మార్గదర్శకులుగా గుర్తిస్తున్నామని వెల్లడించారు.

# ఈ ఫుడ్స్ మీ శరీరంలో పేరుకుపోయిన కొలెస్ట్రాల్ మంచులా కరిగిస్తాయి..

నేటి జీవనశైలి, తప్పుడు ఆహారం మన ఆరోగ్యంపై చాలా ప్రభావం చూపుతున్నాయి. అధిక కొలెస్ట్రాల్ అనేది చాలా మందిని వేధిస్తున్న సమస్య. జంక్ ఫుడ్ తినడం వల్ల అధిక కొలెస్ట్రాల్ తోపాటు పలు అనారోగ్య సమస్యలకు దారి తీస్తుంది. ముఖ్యంగా అనారోగ్యకరమైన ఆహారం గుండె ఆరోగ్యాన్ని మరింత దెబ్బతీస్తుంది. ఆరోగ్యంగా ఉండాలంటే ఆరోగ్యకరమైన ఆహారాన్ని అలవాటు చేసుకోవడం తప్పనిసరని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. కన్సల్టెంట్ పోషకాహార నిపుణుడు రూపాలి దత్తా, “అధిక కొలెస్ట్రాల్‌ను నివారించడానికి మంచి ఆహారం, క్రమమైన వ్యాయామం, శరీర బరువు, ఆరోగ్యకరమైన జీవనశైలి కీలకమని తెలిపారు. , కొలెస్ట్రాల్ స్థాయిలను సమర్థవంతంగా తగ్గించగల ఐదు ఆకర్షణీయమైన ఆహారాల కలయిక గురించి పేర్కొన్నారు.

అధిక కొలెస్ట్రాల్ స్థాయిలు, ముఖ్యంగా పెరిగిన %ాణా% లేదా “చెడు” కొలెస్ట్రాల్, గుండె ఆరోగ్యానికి ముప్పును కలిగిస్తాయి. హృదయ సంబంధ వ్యాధులను అభివృద్ధి చేసే అవకాశాలను గణనీయంగా పెంచుతాయి. %ాణా% కొలెస్ట్రాల్ ధమనులలో పేరుకుపోతుంది, రక్త నాళాలను ఇరుకైన, గట్టిపడే ఫలకాలను ఏర్పరుస్తుంది. కాలక్రమేణా, ఇది గుండెపోటులు, స్ట్రోకులు మరియు కొరోనరీ ఆర్టరీ వ్యాధి వంటి వివిధ హృదయనాళ పరిస్థితులకు దారితీస్తుందని తెలిపారు. శరీరంలో నుంచి చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించుకునేందు ఎలాంటి ఆహారం తీసుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం.

**ఇవి కూడా చదవండి**

కొలెస్ట్రాల్‌ను “మంచి” కొలెస్ట్రాల్‌గా పరిగణిస్తారు, ఎందుకంటే ఇది రక్తప్రవాహం నుండి అదనపు కొలెస్ట్రాల్‌ను తొలగించడంలో సహాయపడుతుంది. మరోవైపు, ఎల్‌డిఎల్ కొలెస్ట్రాల్‌ను “చెడు” కొలెస్ట్రాల్ అని పిలుస్తారు, ఎందుకంటే అధిక స్థాయిలు ధమనులలో ఫలకం ఏర్పడటానికి దోహదం చేస్తాయి.

ఆరోగ్యకరమైన ఆహారం కొలెస్ట్రాల్ స్థాయిలను ఎలా తగ్గించడంలో సహాయపడుతుంది?

తక్కువ సంతృప్త, ట్రాన్స్ ఫ్యాట్స్, ఫైబర్ అధికంగా ఉండే, గుండె-ఆరోగ్యకరమైన పోషకాలను కలిగి ఉన్న ఆహారాలను చేర్చడం ద్వారా ఆరోగ్యకరమైన ఆహారం కొలెస్ట్రాల్ స్థాయిలను నిర్వహించడానికి సహాయపడుతుంది. ఇటువంటి ఆహారాలు %ాణా% కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడతాయి. అంతేకాదు మొత్తం గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి.

కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడానికి ఉత్తమ ఆహారాలు ఇవే:

**1. బ్రౌన్ రైస్‌తో పప్పు తినండి:**

అన్నం, పప్పు ఈ కాంబినేషన్ ను భారతీయులు చాలా ఇష్టపడుతారు. చాలా మంది ఈ కలయికలో వైట్ రైస్‌ను ఎంచుకున్నప్పటికీ, అధిక కొలెస్ట్రాల్ స్థాయిలతో బాధపడుతున్న వ్యక్తులు వైట్ రైస్ కు బదులు బ్రౌన్ రైస్ ఎంచుకోవాలి. బ్రౌన్ రైస్‌లో ఉండే నూనె చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది.

**2. పెరుగు, బాదం:**

పెరుగు, బాదం రెండూ కూడా పోషక శక్తి కేంద్రాలు. సాధారణంగా వీటిని విడిగా తింటుంటాం. అయినప్పటికీ ఈ రెండు కలిపి తింటే అవి కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడానికి గొప్ప ప్రయోజనాలను అందిస్తాయి. బాదంపప్పులో సంతృప్త కొవ్వు ఆమ్లాలు తక్కువగా ఉంటాయి, అయితే పెరుగులో ప్రోబయోటిక్‌లు ఉన్నాయి, ఈ కలయిక కొలెస్ట్రాల్ నిర్వహణలో అద్భుతంగా పనిచేస్తాయి. సంతృప్తికరమైన, పోషకమైన ఆహారం కోసం ప్రతిరోజూ పెరుగుతోపాటు బాదం తినండి.

**3. వెల్లుల్లి, ఉల్లిపాయ:**

వెల్లుల్లి, ఉల్లిపాయలు భారతీయ వంటకాలకు మరింత రుచిని జోడించడమే కాకుండా అధిక కొలెస్ట్రాల్‌ను నివారించడంలో అద్భుతంగా పనిచేస్తాయి. వెల్లుల్లిలో అల్లిసిన్ ఉంటుంది, ఇది కొలెస్ట్రాల్-తగ్గించే లక్షణాలకు ప్రసిద్ధి. ఈ రెండూ కూడా చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించడంలో కీలకం పనిచేస్తాయి.

**4. గ్రీన్ టీ, నిమ్మరసం**



గ్రీన్ టీ, బరువు తగ్గించే ప్రయోజనాలకు ప్రసిద్ధి చెందింది. యాంటీఆక్సిడెంట్లతో నిండిన గ్రీన్ టీ కొలెస్ట్రాల్-తగ్గించే గుణాలను కలిగి ఉంది. గ్రీన్ టీలో నిమ్మరసం కొన్ని చుక్కలను కలపండి. నిమ్మరసంలో ఉండే ఫ్లేవనాయిడ్లు దాని కొలెస్ట్రాల్-నియంత్రణ సామర్థ్యాన్ని మరింతగా పెంచుతాయి. ఈ రిఫ్రెష్ టీని వేడిగా లేదా చల్లగా తాగండి.

**5. పసుపు, నల్ల మిరియాలు:**

పురాతన భారతీయ వంటగది ప్రధానమైన పసుపు , కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడే శోథ నిరోధక లక్షణాలను కలిగి ఉంది. కొలెస్ట్రాల్-చికిత్స సామర్థ్యాలకు ప్రసిద్ధి చెందిన పైపెరిన్ అనే సమ్మేళనాన్ని కలిగి ఉన్న నల్ల మిరియాలు, కొలెస్ట్రాల్-తగ్గించే ప్రయోజనాలను కలిగి ఉన్నాయి. వీటిని రెగ్యులర్ గా సూప్ లలో చేర్చుకున్నట్లయితే చెడు కొలెస్ట్రాల్ కరిగిపోతుంది.

ఈ ఫుడ్ కాంబినేషన్‌లను మీ డైట్‌లో చేర్చుకోవడం ద్వారా, కొలెస్ట్రాల్ స్థాయిలను సమర్థవంతంగా తగ్గించుకోవచ్చు

## హార్ట్ అటాక్‌కి ప్రధాన కారణాలివే.. వీటికి దూరంగా ఉన్నారంటే మీ చిట్టి గుండె సురక్షితం..



ప్రస్తుత కాలంలో మానవాళిని వేధిస్తున్న ఆరోగ్య సమస్యలలో గుండెపోటు ప్రథమ స్థానంలో ఉంది. ఒక్క మాటలో చెప్పాలంటే.. ఈ రోజుల్లో మనం పాటిస్తున్న ఆహారపు అలవాట్లు, జీవనశైలి నేపథ్యంలో గుండె సంబంధిత సమస్యలు అనేవి సర్వసాధారణమని నిపుణులు.. ప్రస్తుత కాలంలో మానవాళిని వేధిస్తున్న ఆరోగ్య సమస్యలలో గుండెపోటు ప్రథమ స్థానంలో ఉంది. ఒక్క మాటలో చెప్పాలంటే.. ఈ రోజుల్లో మనం పాటిస్తున్న ఆహారపు అలవాట్లు, జీవనశైలి నేపథ్యంలో గుండె సంబంధిత సమస్యలు అనేవి సర్వసాధారణమని నిపుణులు పేర్కొంటున్నారు. ఇంకా గుండెపోటు ప్రాణాంతకమని అయితే దాని నుంచి తప్పించుకోవడం చాలా తేలిక అని వారు సూచిస్తున్నారు. అయితే అంతకంటే ముందు గుండెపోటుకు కారణాలేమిటోతెలుసుకుని, దానికి మూలమైన కారకాలకు దూరంగా ఉంటే చాలని చెబుతున్నారు. ఈ క్రమంలో గుండెపోటుకు కారణాలేమిటో ఇప్పుడు తెలుసుకుందా..

**గుండెపోటుకు కారణాలు**

హైబీపీ: గుండెపోటు వంటి హృదయ సంబంధిత సమస్యలకు అధిక రక్తపోటు ప్రధాన కారణమని నిపుణులు చెబుతున్నారు. రక్త నాళాల్లో ప్రవహించే రక్తం ఒత్తిడి చాలా ఎక్కువగా ఉన్నప్పుడు గుండె పోటు వస్తుంది. అలాగే ఈ విధమైన రక్తపోటు గుండె ఆరోగ్యంతో పాటు కిడ్నీలు, బ్రెయిన్, కాలేయం వంటి ఇతర అవయవాల పనితీరు, ఆరోగ్యాన్నికూడా ప్రభావితం చేస్తుంది. ఈ నేపథ్యంలో రక్తపోటుకు కారణమయ్యే ఆహారాలకు దూరంగా ఉండాలని నిపుణులు చెబుతున్నారు.

జీవనశైలి: శారీరక శ్రమ లేకపోవడం, ఎక్కువ సమయం కూర్చొని పనిచేయడం వంటి జీవనశైలి అలవాట్ల కారణంగా కూడా గుండెపోటు సంభవించే ప్రమాదం ఉందని కార్డియాలజిస్టులు పేర్కొంటున్నారు. ఈ మేరకు ప్రతిరోజు భోజనం తర్వాత కనీసం 10 నిముషాలు లేదా 400 మీటర్లు అయినా నడవడం మంచిదని వారు సూచిస్తున్నారు.

**ప్రకృతి సంరక్షణ కోసం ప్రధాని మోదీ పిలుపు..**

ఆహారపు అలవాట్లు: తినే ఆహారమే ప్రధానంగా మన ఆరోగ్యంపై ప్రధానంగా ప్రభావం చూపుతుంది. ఎలా అంటే ఉప్పు, కొవ్వు, చక్కెర ఎక్కువగా ఉన్న ఆహారాలను తినడం వల్ల శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయి పెరుగుతుంది. ఫలితంగా అది గుండె పోటుకు దారితీస్తుంది. కాబట్టి ఆహారం విషయంలో కూడా జాగ్రత్త వహించాలని నిపుణులు చెబుతున్నారు.

**మద్యపానం:** పరిమితమైన మోతాదులో మద్యం తాగితే ఆరోగ్యానికే ప్రయోజనం, కానీ మితిమీరితే ప్రాణాలకే ప్రమాదమని వైద్య నిపుణులు చెబుతున్నారు. గుండెపోటుకు కూడా అధిక మోతాదులో మద్యం తాగడమే కారణమని వారు అంటున్నారు.

# మీ పిల్లలకు టీకాలు వేయిస్తున్నారా? అయితే ఈ విషయాలు తప్పకుండా గుర్తుంచుకోండి



పుట్టినప్పటి నుంచి బిడ్డకు ఎప్పటికప్పుడు ఎన్ని టీకాలు వేయాలో తల్లిదండ్రులకు తప్పనిసరిగా తెలిసే ఉంటుంది. ప్రతి బిడ్డకు సకాలంలో టీకాలు వేయడం చాలా అవసరం. పిల్లవాడు ఆరోగ్యంగా ఉండాలంటే పీడియాట్రిక్ వైద్యుడు సూచించిన టీకాలు వేయాలి. పిల్లలకు టీకాలు వేయడంలో తల్లిదండ్రుల పాత్ర కీలకం. అయితే పిల్లలకు టీకాలు వేయించే ముందు తల్లిదండ్రులు తప్పకుండా ఈ విషయాలు గుర్తుపెట్టుకోవాలి. అవేంటో తెలుసుకుందాం.

రోగనిరోధక వ్యవస్థను మెరుగుపరుస్తుంది:

ప్రస్తుత కాలంలో టీకాలు కూడా ఖరీదైనవి. ముఖ్యంగా, నొప్పిలేని టీకాలు అందుబాటులో ఉన్నాయి. అంటు వ్యాధులతో పోరాడే ప్రయత్నంలో, మానవ రోగనిరోధక శక్తిని సున్నితం చేయడం ద్వారా టీకా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. వ్యాక్సినేషన్ అనేది వ్యాధికారక లేదా వ్యాధికారక ప్రేరిత ప్రోటీన్‌లలో కొంత భాగాన్ని బహిర్గతం చేసిన తర్వాత మానవ రోగనిరోధక వ్యవస్థను మెరుగుపరుస్తుంది.

రోగనిరోధక వ్యవస్థ వ్యాధికారక కారకాలకు వ్యతిరేకంగా ప్రతిరోధకాలను, జ్ఞాపకశక్తి కణాలను ఉత్పత్తి చేస్తుంది. వ్యాధిని కలిగించే సూక్ష్మజీవులతో పోరాడటానికి సహాయపడుతుంది. పిల్లలు అనేక వ్యాధులకు గురవుతారు. బాల్యంలో రోగనిరోధకత బలమైన రక్షణ ప్రతిస్పందన, సమర్థత, రక్షణ వ్యవధిని అందిస్తుంది.

టీకాల విషయంలో వీటిని గుర్తుంచుకోండి:

-మీ శిశువైద్యునితో రోగనిరోధకత షెడ్యూల్ గురించి తెలుసుకోని వాటి గురించి చర్చించండి
-మునుపటి టీకాల రికార్డును డాక్టరుకు చూపించండి.
-మునుపటి టీకా దుష్ప్రభావాల గురించి చెప్పండి
-పిల్లల గురించి ముందుగా ఉన్న ఏవైనా వైద్య పరిస్థితులను తెలియజేయండి
-టీకాలు వేయడానికి ముందు పిల్లవాడు ఆరోగ్యంగా ఉన్నాడా లేదా పరీక్షించండి.
-నొప్పిని తగ్గించడానికి ఇంజెక్షన్ సైట్‌పై గట్టిగా నొక్కండి.
-టీకా నుండి ఏవైనా దుష్ప్రభావాల కోసం చెక్ చేయండి.

టీకా విషయంలో ఇలా చేయకూడదు:

-టీకాలు వేయించే విషయంలో తల్లిదండ్రులు చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. అర్హత ఉన్న వైద్యుడి దగ్గర మాత్రమే టీకాలు వేయించాలి.
-టీకా షెడ్యూల్‌ను మిస్ చేయవద్దు
-ఇంజెక్షన్ సైట్‌ను తీవ్రంగా రుద్దవద్దు
-టీకాకు ముందు డాక్టర్ సూచించని మందులు, యాంటీబయాటిక్స్ ఇవ్వవద్దు.

# మహిళలకు జింక్ ఎందుకు ముఖ్యం అది లేకపోవడం వల్ల ఎలాంటి సమస్యలు వస్తాయి?




స్త్రీ శరీరం ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటుంది. ఇది యుక్తవయస్సు నుండి గర్భం, తల్లిపాలు, రుతువిరతి వరకు అనేక మార్పులకు లోనవుతుంది. శరీరానికి ఐరన్, కాల్షియం ఎంత అవసరమో, జింక్ ఉనికి కూడా అంతే ముఖ్యం. మన శరీరంలో పోషకాలు ఉండటం మంచి ఆరోగ్యానికి చాలా ముఖ్యం. జింక్ మన ఆరోగ్యానికి అవసరమైన ఖనిజాలలో ఒకటి. దాని లోపం అనేక సమస్యలను కలిగిస్తుంది.

**జింక్ చర్మ ఆరోగ్యానికి మంచిది:**

జింక్ యాంటీ బాక్టీరియల్ సామర్థ్యాల వల్ల మొటిమలు, తామర, ఇతర చర్మ సమస్యలను నివారించవచ్చు.

ఇది ఆరోగ్యకరమైన చర్మాన్ని కలిగి ఉండటానికి, వృద్ధాప్య సంకేతాలను తగ్గించడానికి, కొల్లాజెన్ ఏర్పడటానికి ప్రేరేపిస్తుంది.స్త్రీ పునరుత్పత్తి వ్యవస్థ అభివృద్ధి, పనితీరు జింక్‌పై ఎక్కువగా ఆధారపడి ఉంటుంది. ఇది ఈస్ట్రోజెన్, ప్రొజెస్టెరాన్, టెస్టోస్టెరాన్ శరీరం సంశ్లేషణకు కూడా బాధ్యత వహిస్తుంది. లైంగిక అభివృద్ధికి అవసరమైన ముఖ్యమైన హార్మోన్లు, సంతానోత్పత్తికి జింక్ చాలా అవసరం.

**జింక్ మెదడు ఆరోగ్యానికి సహాయపడుతుంది:**

మెదడు అభివృద్ధికి, పనితీరుకు జింక్ చాలా అవసరం. ఇది న్యూరోట్రాన్స్మిటర్ల ఉత్పత్తిలో పాల్గొంటుంది, ఇవి మానసిక స్థితిని నియంత్రించడానికి, నరాల ప్రేరణల ప్రసారానికి చాలా ముఖ్య పాత్ర పోషిస్తుంది.

జింక్ వల్ల గుండె ఆరోగ్యం ప్రభావితమవుతుంది. ఇది రక్తపోటును నియంత్రిస్తుంది. బలమైన రక్త నాళాలను నిర్వహించడానికి సహాయపడుతుంది. ఆరోగ్యకరమైన ఎముకలను రూపొందించడానికి జింక్ కీలకమైన ఖనిజం.

## కష్టమైన సరే కాస్త అలవాటు చేసుకోండి.. ‘మొక్కజొన్న రొట్టె’ ఆరోగ్యానికి ఎంత మంచిదో తెలుసా..?



మొక్కజొన్న ఉత్తరభారతంలో చాలా ఎక్కువగా వినియోగిస్తారు. ఇది సాధారణంగా శీతాకాలంలో వినియోగిస్తారు. దీనిని గోధుమ పిండికి ప్రత్యామ్నాయంగా వినియోగిస్తారు. ఈ మొక్క జొన్న రొట్టెలో మెగ్నీషియం, కాల్షియం పుష్కలంగా ఉంటాయి. కాబట్టి దీని వినియోగం ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. కార్న్ బ్రెడ్ తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ తగ్గుతుంది. కాలక్రమేణా బరువు తగ్గుతారు. ఈ రోటీలో టానిన్ కంటెంట్ చాలా ఎక్కువ. కాబట్టి మధుమేహాన్ని నివారిస్తుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులు ఎటువంటి భయం లేకుండా మొక్కజొన్న రొట్టె తీసుకోవచ్చు. దీనితో పాటు, ఇది రక్తపోటును నియంత్రిస్తుంది. గుండె ఆరోగ్యానికి కూడా సహాయపడుతుంది. మొక్కజొన్నలో ఐరన్, ఫాస్పరస్, జింక్ , వివిధ విటమిన్లు పుష్కలంగా ఉన్నాయి. అనామ్లజనకాలు సమృద్ధిగా ఉంటాయి. మొక్కజొన్న పిండి కంటి చూపుకు కూడా చాలా మంచిది. మొక్కజొన్న పిండితో చేసిన రొట్టెలో కెరోటినాయిడ్లు, విటమిన్-ఏ ఎక్కువగా ఉంటాయి. అందుకే ఇది మన ఆరోగ్యానికి ఎంతో మంచిది. ముఖ్యంగా కళ్లకు ఎంతో మేలు చేస్తాయి.

క్యాన్సర్, రక్తహీనత నివారణలో కూడా మొక్కజొన్న సహాయపడుతుంది. ఇది గ్లూటెన్ ఫ్రీ , బరువు తగ్గడానికి చాలా ప్రభావవంతంగా ఉంటుంది, ఎందుకంటే ఇందులో కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్‌లు ఉంటాయి. ఇవి విచ్ఛిన్నం కావడానికి ఎక్కువ సమయం తీసుకుంటాయి. ఇది బరువును సరిగ్గా నిర్వహించడంలో సహాయపడుతుంది. కొన్నిసార్లు, జ్వరం పెరిగినప్పుడు, అన్నం తినడం ఇష్టం లేక కష్టంగా ఉంటుంది. అప్పుడు మొక్కజొన్న రొట్టె ఉపయోగకరమైన ఆహారం. అలాగే, ఈ రోటీని తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థ మెరుగుపడుతుంది.

మన శరీరంలో ఎర్రరక్తకణాలు లేకపోవడం వల్ల రక్తహీనత ఏర్పడుతుంది. అలాంటప్పుడు ఆహారంలో ఐరన్ ఉన్న వాటిని ఎక్కువగా చేర్చుకోవాలి. మొక్కజొన్నలో ఐరన్ తగినంత పరిమాణంలో ఉంటుంది

Printed,Published and owned by CHALLA MADHUSUDHANA RAO,and Printed at VEERENDRA GRAPHICSD.NO.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001. Guntur Dist, A.P.
and Published at D.No.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001, Guntur Dist, A.P. R.N.I. No. APTEL/2013/48712 Editor : CHALLA MADHUSUDHANA RAO